# సాగునీటి ప్రాజెక్టులపై మంత్రుల సమీక్ష

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రాజెక్టుల పనితీరుపై ఆరా

త్వరితగతిన సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలి...

ఇరిగేషన్ అధికారులకు మంత్రులు ఉత్తమ్, భట్టి, పొంగులేటి, తుమ్మల ఆదేశాలు



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 20, జనవరి 2024 16 పేజీలు



9 లో..

## అవినీతికి మరో పేరు

# మైనింగ్, టీఎస్ఎండీసీ శాఖలు

భద్రాద్రి జిల్లా మైనింగ్,టీఎస్ఎండీసీ శాఖల్లో వింత సంస్కృతి

సంవత్సరాల తరబడి పాతుకుపోయిన అధికారులు

ప్రభుత్వం మారినా .. ప్రక్షాళనకు నోచుకోని కార్యాలయాలు

అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్న ఇసుక మాఫియా ?

భద్రాద్రికొత్తగూడెం,ప్రభాతవార్త, ప్రతినిధి : భద్రాద్రికొత్తగూడెం జిల్లా మైనింగ్,టీఎస్ఎండీసీ శాఖలలో వింత సంస్కృతి చోటుచేసుకుంది. సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో మూడు నుండి 5 సంవత్సరాలలోపు ఒకే చోట పనిచేసిన అధికారులను బదిలీ చేస్తుంటారు. నగదు లావాదేవీలకు సంబంధించిన శాఖలలో సంవత్సరం నుండి మూడు సంవత్సరాలలోపు తప్పనిసరిగా బదిలీలు చేపడుతుంటారు. కానీ కొత్తగూడెం మైనింగ్,టీఎస్ఎండీసీ కార్యాలయంలలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు సంవత్సరాల తరబడి ఇక్కడే సీట్లకు అత్తుక్కుపోయి విధులు నిర్వహిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఇసుక, మెటల్, మట్టి క్వారీలు కలిగి ఉన్న జిల్లా భద్రాద్రికొత్తగూడెం. ఇక్కడ మైనింగ్, టీఎస్ఎండీసీ శాఖలలో పనిచేసే అధికారులకు మూడు పువ్వులు .. ఆరు కాయలుగా ఆర్థిక వ్యవహారాలు నడుస్తుంటాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



2 లో..

## విభజన చట్టానికి విరుద్ధంగా..

# ఎత్తిపోతలకు నిప్పు

రూ.1354 కోట్ల ప్రజాధనం మట్టిపాలు

మంత్రుల సమీక్షలో బయటపడ్డ భయంకర నిజాలు

తవ్వితీసిన పైపులు ఏఖాతాలోకి వెళ్ళాయి

## రుద్రంకోట లిఫ్ట్ రద్దు అన్యాయం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఇందిరాసాగర్ రుద్రంకోట ఎత్తిపోతల పథకపు దురాగతాలు మళ్ళీ తెరమీదికొచ్చాయి. కోటానుకోట్ల ప్రజాధనం ఎలా దుర్వినియోగమైందో, నేటికీ అదే తంతు ఎంత బరితెగింపుగా కొనసాగుతున్నదో.,రాష్ట్ర మంత్రుల శుక్రవారం నాటి హైద్రాబాద్ సమీక్షలో బయటపడింది. నీటిపారుదల-ఆర్థిక-రెవెన్యూ-వ్యవసాయ శాఖాల మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావులు సంయుక్తంగా ఉన్నతస్థాయి రివ్యూ నిర్వహించారు. తదనంతరం వారంతా వెల్లడించిన గతాన్ని గమనిస్తే ప్రజల్ని ఆ పాలకులు ఎంతటి వెర్రివాళ్ళని చేశారో తెలిసిపోతున్నది. ఇందులోని అంశాలు ఇలా ఉన్నాయి.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

నాణ్యమైన మిర్చికి ధర తగ్గిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



9వ పేజీలో...

## దగాపడుతున్న..

# పత్తి రైతు



2 లో..

కత్తిమీద సాములా మారిన విక్రయాలు

జిన్నింగ్ మిల్లు గుప్పిట్లోనే సీసీఐ బయ్యర్

రైతుల నుంచి తిరస్కరించిన పత్తిని దళారుల నుంచి కొనుగోలు చేస్తున్న సీసీఐ

మద్దతు ధర అందక నష్టపోతున్న రైతన్నలు

అక్రమాలకు పాల్పడుతున్న జిన్నింగ్ మిల్ నిర్వాహకులు

చర్యలు తీసుకోవాలని అన్నదాతల వేడుకోలు

పట్టించుకోని సంబంధిత జిల్లా అధికారులు

# విభజన చట్టానికి విరుద్ధంగా ఎత్తిపోతలకు నిప్పు

(మొదటి పేజీ తరువాయి..)

**విభజన చట్టానికి విరుద్ధంగా ఎత్తిపోతలకు మంటపెట్టారు:**

అమాత్యుల సమీక్షలో ప్రధానంగా ఇందిరాసాగర్(రుద్రంకోట), రాజీవ్‌సాగర్ దుమ్ముగూడెం లిఫ్ట్ పథకాల "భ్రష్టత్వ" నేపథ్యం వీధినపడింది. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో 2005లో ఈ రెంటిపైనా ప్రత్యేక దృష్టిపెట్టి సాకారం చేయాల నుకున్నారు. లక్షల ఎకరాలకు సాగునీరందించాలని కలలుగన్నారు. దరిమిలా జిఓఎం ఎస్ నెంబర్: 249/30/12/2005 జారీ అయి రాజీవ్‌సాగర్ దుమ్ముగూడెం కి రూ.1681 కోట్లు,రుద్రంకోట ఎల్ఐ స్కీంకి రూ.1824కోట్లు మొత్తం కలిపి రూ.35 05 కోట్ల మంజూరు వచ్చింది. దుమ్ముగూడెం ఎల్ఐ ని ఫిబ్రవరి-2013.,రుద్రంకోట ఎత్తిపోతల పథకాన్ని మార్చి-2013 మాసాలకల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు కూడా. స్థూలంగా ఇది ఈ మంజూరీలకు సంబంధించిన సమాచారం.

**ప్రజాధనం ఇలా మట్టిలో కలిసింది :**

దుమ్ముగూడెం కి మంజూరిచ్చిన రూ.1681 కోట్లలో రూ.886.59కోట్లు, ఇందిరాసాగర్ ఎత్తిపోతలకు కేటాయించిన రూ.1824కోట్ల నుంచి రూ.1064.314 లను ఖర్చు పెట్టేశారు. ఈ జమాఖర్చుల తేదీలు ఎప్పటివంటే 2014-జూన్ నెల 2వతేదీ స్టేట్ అపాయింట్‌మెంట్ వరకూ అని చెబుతున్నారు. ఇక ఈరెంటి టోటల్ శాక్షన్లనుంచి డబ్బు పప్పువప్పు చేయగా మిగిలింది 1353.96 కోట్లు. ఐతే ఇంతలోనే రాష్ట్రాలు విడిపోవడంతో రుద్రంకోట-దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకాలకు గ్రహణం మొదలయింది. ఈరెంటినీ కెసిఆర్ సర్కార్ ఆపేసింది. జిఒ ఎంఎస్ నెంబర్: 111అండ్ సిఎడి ప్రాజెక్ట్-3/తేది:09.02.2017 ద్వారా నిర్దాక్షిణ్యంగా ఎబాలిష్ చేసి పారేశారు. ఇంకేం మిగిలింది. రెండు ప్రాజెక్టులమీదా ఖర్చు పెట్టిన రూ.1950కోట్ల చిల్లర ప్రజాధనం నిండు గోదాట్లో కలిసిపోయింది. ఇక్కడే పాలకుల నియంత పోకడలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇందిరాసాగర్ లిఫ్ట్ హెడ్‌వర్కుల లోకేషన్ రుద్రంకోట గోదావరి పాయింట్ ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్ళిపోయింది. కాబట్టి ఆ రాష్ట్రం నుంచి నీటినితోడి తెచ్చుకోవడానికి అనేక ఆటంకాలు ఎదురవుతాయనే మిషతో దీన్ని రద్దుచేశామన్నారు. ఇక్కడే అసలైన పాయింటుంది. విభజన చట్టంలోని గెజిట్‌పబ్లికేషన్ పార్ట్-2, 11వ షెడ్యూల్ సెక్షన్ 85(7)(ఇ) పేజి నెంబర్:68 పారా నెంబర్:8 లో దీనికి సంబంధించి చాలా స్పష్టమైన మార్గదర్శకాలున్నాయి. ఏవైతే ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇప్పటికే అంటే విడిపోయే నాటికన్నా ముందే ప్రగతిలో ఉన్నాయో (ఆన్‌గోయింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు) వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఆపరాదని చెప్పారు. వీటి విషయంలో ఇరు రాష్ట్రాలూ సమన్వయంతో పనిచేసుకుంటూ వాటిని ముందుకు సాగనీయాలని సూచించారు. కాబట్టి ఇందిరాసాగర్ లిఫ్ట్ హెడ్‌వర్కుల ప్రాంతం "ఆంధ్రాలో ఉన్నందుకు రద్దు చేస్తామని చెప్పడం" సహేతుకం కాదు. అయినా రద్దుచేసి రూ.1064.314కోట్లు దుబారా చేశారు. అదే దారిలో దుమ్ముగూడెం కూడా. నిజానికి ఈ హెడ్‌వర్క్ తెలంగాణాలోనే ఉన్నది. కానీ కనికరం లేకపోగా, ప్రాజెక్టుని రద్దుచేసి ఇందులోనూ రూ.886.59కోట్లు వృథా కావడానికి ప్రభుత్వమే కారణమైంది. అంతే కాదు శుక్రవారం నాటి హైదరాబాద్ సమీక్షలో మంత్రి మల్లుభట్టివిక్రమార్క ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మరో ఆసక్తికర వ్యాఖ్య చేశారు. " రాష్ట్ర విభజన జరిగినా కూడా రుద్రంకోట-దుమ్ముగూడెం ఎత్తిపోతల కొనసాగింపుకు వీలున్నా.,తోసిపారేసి, దీని డిజైన్లను కాస్త అటుఇటు చేసి.,సీతారామలిఫ్ట్ అనే కొత్త నామకరణం చేసి, కెసిఆర్ మార్క్ ఉంటేలా చూసుకున్నారు. దీనివల్ల ఈరెంటికీ ఖర్చు చేసిన రూ.1900 కోట్ల పైచిలుకు డబ్బుని నాశనం చేశారు. నిజానికి వీటిమీద బ్యాలెన్స్ ఉన్న రూ.1354.96 కోట్లతో ఈరెండూ పూర్తిచేసే సావకాశం ఉన్నది. కానీ ఏకంగా దాన్ని రూ.26వేల కోట్లకు తీసుకువెళ్ళి ఆగమాగం చేశారు." ఇది ఆయన చేసిన కామెంట్. మరి దీన్నిబట్టి ఈ వ్యవహారంలో ఎంతటి గోల్‌మాల్ జరిగిందో పాఠకులే ఆలోచించాలి.

దీనికితోడు అశ్వారావుపేట మండల పరిధిలో భూమిలో పాతిన భారీ ఐరన్‌పైపులను ఏడాది క్రితం ఇరిగేషన్ విభాగమే తవ్వితీసుకుపోయింది. ఎక్కడికి తీసుకుపోతున్నారని ఆర్‌టిఐ కింద సమాచారం అడిగితే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులకని సమాధానం చెప్పారు. ఏ ప్రాజెక్టుకి ఎన్ని పైపులు వెళ్ళాయి ? అక్కడకూడా వీటి తయారీకి కొత్త బిల్లులు పెట్టారా ? లేక రవాణా-ఇతర ఖర్చులు మాత్రమే ఎంబి చేశారా ? అనే దానిపై ప్రభాతవార్త రాష్ట్రస్థాయిలో ఇన్వెస్టిగేట్ చేస్తున్నది. త్వరలో ఆ వివరాలను కూడా బయటపెట్టబోతున్నాం. సాక్షాత్తూ సీనియర్ మంత్రులే చెప్పారు. ఇదంతా కోటాను కోట్ల కుంభకోణమని.

# సాగునీటి ప్రాజెక్టులపై మంత్రుల సమీక్ష

ఖమ్మం,జనవరి 19, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనితీరుపై సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వ హించారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10లక్షల ఎకరాలకు సాగునీరు అందించే



సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావులు ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ మురళీధర్, ఇతర ఉన్నతా ధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు అభివృద్ధికి నోచు కోలేదని, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఉత్తమ్ కుమా ర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పెండింగ్‌లో ఉన్న పనులు గుర్తించి వాటిని వెంటనే పూర్తి చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని, వచ్చే సీజన్ నాటికి సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు సాగునీటి ప్రాజె క్టులపై దృష్టి కేంద్రీకరించడం రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అత్యంత ప్రాధాన్యత సంతరించుకోవడంతో ఆ దిశగా జిల్లాకు చెందిన మంత్రులు సాగునీటి వనరుల లభ్యతపై సమీక్ష నిర్వ హించడం, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులను అప్రమత్తం చేయటం ఉమ్మడి జిల్లాకు మహర్దశ పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పుకోవచ్చు.

# దగా పడుతున్న 'పత్తిరైతు'

కొత్తగూడెం, ప్రభాతవార్త:

దేశానికి వెన్నుముఖ అయిన రైతు దళారుల చేతిలో దగా పడుతున్నాడు... దేశానికే అన్నం పెడుతున్న అన్నదాత ఆవేదన చెందుతున్నాడు. ఆరుగాలం కష్టించి చెమటోడ్చి పండించిన పంటను విక్రయించుకోవాలంటే దళారుల కాళ్లపట్టుకోవాల్సి న దుస్థితి నెలకొంది. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా అని మాస్తే అది కూడా లేదు... పొలంలో పండిన పంటను ఇంట్లో దాచుకోలేక, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక, తెచ్చుకున్న సొమ్మును తిరిగి నిజాయితీ ఇచ్చేయ్యాలనే ఆలోచనతో అన్నదాత తక్కువ ధరకేపత్తిని విక్రయించడానికి సిద్ధమయ్యాడు. సీసీఐ అధికారులు వచ్చి కొంటే మద్దతు ధరతో పాటు మంచిగా లాభం కూడా వస్తుంది.. కానీ అందరూ ప్రైవేట్ దళారులకే ఉండటంతో అసలు మరో మాట మాట్లాడకుండా వారు చెప్పిందే రేటు అన్నట్లుగా నోరు మూసుకొని ఇవ్వక తప్పడం లేదు. మళ్లీ వాళ్లను కాదని వేరే చోటుకు వెళ్తే... వేరే ప్రాంతానికి వెళ్లినా వెంటనే ఫోన్ల ద్వారా సమాచారం ఇచ్చుకుంటూ ఆ రైతు పత్తిని మరీ తక్కువ ధరకే అడిగి మరింత క్షోభకు గురి చేస్తున్నారు. ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ.7 వేల వరకు ఉందని చెప్పినా కానీ దళారులు మాత్రం రూ.5 వేల నుంచి రూ.6 వేల లోపు మాత్రమే ఖరీదు కట్టి పంటను కొనుక్కుంటున్నారు. కష్టపడిన రైతు నష్టాల్లో ఉన్నా కానీ దళారులు మాత్రం భారీగానే సంపాదించుకుంటున్నారు. రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేయాలంటే పదిసార్లు ఆలోచించే అధికారులు దళారుల వద్ద లారీలకు లారీలు పత్తిని ఎలా కొనుక్కుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- జిన్నింగ్ మిల్లు గుప్పిట్లోనే సీసీఐ బయ్యర్**

జిల్లా కేంద్రం సమీపంలోని కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలంలోని దేగలమడుగులో ఉన్న మంజీత్ కాటన్ మిల్లులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సీసీఐ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు తమకు అనుకూలంగా మలుచుకుంటూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు. రైతులకు అందాల్సి న మద్దతు ధర అందకుండా మిల్లు నిర్వాహకులు సీసీఐ బయ్యర్లను కమీషన్ల మత్తులో కి లాగి తమ కనుసన్నల్లోనే కొనుగోలు జరిగేలా చూసుకుంటున్నారు. ఎవరైనా రైతులు తమ పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలంటే తెల్లవారు జామున అంటే అర్ధరాత్రి నుంచి వాహనాలు క్యూ కడుతున్నారు. అప్పుడు వెళ్లేనే మరుసటి రోజు మధ్యాహ్నం వరకు తమ పత్తి విక్రయాలు జరగవంటూ రైతులు చెప్పకనే చెప్తున్నారు. ఈ రోజు పత్తిని అమ్మితే వారం రోజుల్లోపు మన ఖాతాల్లో డబ్బులు వేస్తున్నారని, అన్ని ఆధారాలు తీసుకెళ్లాలి, గంటలకొద్ది క్యూలో ఉండటం వల్ల రైతులు విసు చెంది ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి పత్తి విక్రయాలు చేసుకుంటున్నారు. వారం పది రోజులు డబ్బుల కోసం ఎదురుచూడటం కంటే అమ్మిన సుమారు ఐదు పది నిమిషాల్లోనే మన చేతుల్లోకి డబ్బులు వచ్చేస్తున్నాయంటూ చెప్తున్నారు. అయితే ప్రైవేట్ దళారులు పత్తి అమ్మిన రైతులకు వెంటనే డబ్బులు ఇస్తుంటే సీసీఐమాత్రం ఎందుకు ఇవ్వడం లేదు, ప్రైవేట్ దళారుల వద్ద ఉన్న డబ్బు సీసీఐ దగ్గర లేదా, లేకుంటే అందరూ ఇక్కడికి తెచ్చి అమ్ముకుండా ఉండేందుకు ఇలా ఆలస్యం చేస్తున్నారేమో అంటూ రైతులు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రం మంజీత్ కాటన్ నిర్వాహకుడి గుప్పిట్లోనే పెట్టుకున్నట్లు తెలుస్తోంది. సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసేందుకు బయ్యర్‌ను సైతం కమీషన్ల మత్తులో దింపారు. సీసీఐ బయ్యర్ నిర్ధారించాల్సి న మద్దతు ధరను సైతం మిల్లు నిర్వాహకులే ఖరారు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పత్తి పంటను పండించిన రైతులు నేరుగా తమ పంటను అమ్ముకోవాలంటే సీసీఐ అధికారులు, సవాలక్ష నిబంధనలు పెడుతున్నారు. తేమ శాతం అధికంగా ఉందని, పత్తి పింజ పరిమాణం సక్రమంగా లేదని, మద్దతు ధరలో రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు కోత విధిస్తున్నారు. విక్రయించిన తర్వాత రైతులకు సకాలంలోడబ్బులు చెల్లించడం లేదు. దీంతో సీసీఐకి పత్తి పంటను అమ్ముకోలేక రైతులు అక్కడే ఉన్న మిల్లు నిర్వాహకులను సంప్రదించి వారికే తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన పత్తిని అదే సీసీఐలో మద్దతు ధరకు అమ్ముకుంటు మిల్లు నిర్వాహకులు నిలువు దోపిడీ చేసునతన్నారు.

**- మిల్లర్లకే సై అటున్న సీసీఐ...**

రైతుకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన భారత పత్తి సంస్థ (సీసీఐ) తీరు జిన్నింగ్ మిల్లులకు ప్రయోజనం కలిగించేలా ఉంటోంది. సీసీఐ కొనుగోలు కేంద్రాలు మిల్లుల్లో ఏర్పాటు చేయడం, మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయించిన పత్తిని కూడా మిల్లు వరకు రైతులే తరలించాల్సి రావడం, డబ్బు చెల్లింపులో జాప్యం వెరసి తక్కువ ధరకైనా ప్రైవేట్ కొనుగోలుదారులనే ఆశ్రయించాల్సి న పరిస్థితి నెలకొంది. ప్రస్తుత సీజన్‌లో సీసీఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 365 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. ఇప్పటి వరకు 285 కేంద్రాలు తెరవచుకున్నాయి. వీటి ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 81,90,966 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. పత్తి అధికంగా సాగయ్యే ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సీసీఐ కొనుగోళ్లు అంతంతమాత్రంగా ఉన్నాయి. మద్దతు ధరను క్వింటాకు రూ.7020 నుంచి రూ.6920కి తగ్గించారు. దేశ వ్యాప్తంగా ఏకరీతి విధానం అమలు చేస్తుండటంతో రాష్ట్రంలో రైతులు నష్టపోతున్నారు. ఈ నెల 12వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా వరంగల్ రీజియన్‌లో 182 కొనుగోలు కేంద్రాల ద్వారా 55,49,719 క్వింటాళ్లు, హైదరాబాద్ రీజియన్‌లో 103 కొనుగోలు కేంద్రాల ద్వారా 26,41,247 క్వింటాళ్ల పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేసినట్లు అధికారులు చెప్తున్నారు.

**- దగా పడుతున్న 'పత్తిరైతు'**

అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి... పెట్రోల్, డీజిల్ ధర కూడా పెరిగింది... కూలీరేట్లు కూడా పెరిగాయి... కానీ రైతన్నల పంటకు మాత్రం మద్దతు ధర పెరగడం లేదు. ఆరుగాలం కష్టించి పంట పండించిన తర్వాత పెట్టుబడులు కూడా వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్న రైతుకు సీసీఐ రూపంలో నిరాశే మిగులుతోంది. అధికారికంగా కొనుగోలు చేయాల్సిన పత్తి పంటను జిన్నింగ్‌మిల్ నిర్వాహకులతో కుమ్మక్కై కాసులకు కక్కుర్తి పడి తమకు కమీషన్లు రావాలనే ఉద్దేశంతోనే సీసీఐకి వచ్చిన పత్తిని వెంటనే కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పంట చేతికందే సమయానికి అకాల వర్షాలు, పంట వస్తున్న సమయంలో వర్షాలు పడవు... తీరా పంట మంచిగా వస్తున్న సమయంలో కూలీలు దొరకరు... దొరికినా కానీ కూలీ రేట్లు ఎక్కువగా పెంచడం ఇలా అన్ని రకాలుగా కష్టనష్టాలను చవిచూసిన రైతు మద్దతు ధర ఇవ్వకపోవడంతో కన్నీటి పర్యంతమవుతున్నాడు. చేసిన అప్పులు ఎలా తీరుతాయి, అసలు ఏం చేయాలని దిగాలు చెందుతున్నారు. ప్రైవేట్ దళారులు మధ్యలోకి వచ్చేసి రైతులను మరింతగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సీసీఐ వాళ్లకు అమ్మితేనేమో డబ్బులు సకాలంలో ఇవ్వరు... డబ్బులు ఇచ్చే ప్రైవేట్ దళారులు మాత్రం నిలువుగా ముంచేస్తున్నారు. ఇలా రైతు అందరి చేతిలో అన్ని విధాలుగా దగా పడుతునే ఉన్నారు. మనమంతా రైతులను కాపాడుకోలేకపోతే భవిష్యత్తులో మనం తినడానికి కూడా తిండిగింజలు దొరక్క వన్న విషయం వాస్తవమే.

**- పట్టించుకోని సంబంధిత జిల్లా అధికారులు...**


సీసీఐ చేస్తున్న మోసాలు, ప్రైవేట్ దళారుల చేతిలో రైతన్నలు దగా పడుతున్నా కానీ, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సి న జిల్లా సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అసలు అధికారులు ఉన్నారా లేరా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు.

జిల్లా కేంద్రం సమీపంలోని సుజాతనగర్‌లో ప్రైవేట్ దళారులు పత్తి కొనుగోలు చేస్తున్నా, పక్కనే ఉన్న దేగలమడుగులోని జిన్నింగ్ మిల్లులో ఇంతతంగా జరుగుతున్నా కానీ ఎప్పుడు పట్టించుకున్న పాపాన పోలేదని చెప్పక తప్పడం లేదు. జిల్లా కలెక్టర్ అయినా సరే స్పందించాలని, లేకపోతే వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని రైతులు చెప్తున్నారు.

తమకు మద్దతు ధర లేకపోయినా కానీ తక్కువ ధరలకు పత్తిని విక్రయిస్తున్నా, ఇదేమిటని ప్రశ్నిస్తే మా పత్తి కొనకుండా వదిలేస్తారేమోననే భయంతోనే వారు పత్తిని విక్రయిస్తున్నట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు భారీగానే లంచాలు తీసుకుంటున్నారు కాబట్టే పట్టించుకోవడం లేదని జిల్లా రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం...

## అర్హులైన వారికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తాం: ఎమ్మెల్యే కోరం




కామేపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):
6గ్యారంటీలను అమలు చేసి చూపిస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. అర్హులైన వారందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. కామేపల్లి రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ....పేదల అభివృద్ధియే సర్కారు ప్రధాన ధ్యేయమన్నారు. నియోజకవర్గంతో పాటు కామేపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి ఆదర్శంగా నిలపడం తమ లక్ష్యమన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించి మెరుగైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ ఎల్లప్పుడు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో కె. విజయభాస్కర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, ఎంపీపీ బానోత్ సునీత, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సునీతలక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు అజ్మీర అర్జున్, కొడెం సులోచన, విజయ, లకావత్ సునీత, కిన్నెర నాగయ్య, ఏవో బి. తారాదేవి, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం



కామేపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):
పీఆర్టీయు కామేపల్లి మండల అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు తండ్రి గుడిపూడి వెంకయ్య 19వ వర్ధంతి సందర్భంగా స్పూర్తి షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు మోతుకూరి మధు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎలమద్ది వెంకటేశ్వర్లు వైవి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....గుడిపూడి శ్రీనివాసరావు వారి తండ్రి జ్ఞాపకార్థం షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అందరికీ స్పూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్ బుర్రి వెంకటకుమార్, నర్ర రమేష్, గుడిపూడి శ్రీనివాసరావు, పెద్ద లక్ష్మణ్, షేక్ సుభాన్, బానోత్ భాస్కర్, హన్మంతరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గా పనులకు ఎమ్మెల్యే కనకయ్య శంకుస్థాపన



కామేపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం ముచ్చర్లలో జాన్‌పాడ్ సైదులు దర్గా పునర్నిర్మాణ పనులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. ముస్లీం సోదరులతో కలిసి పూజలు నిర్వహించి అట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లీం సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారి కష్టసుఖాల్లోనూ పాల్పంచుకుంటానని స్పష్టం చేశారు. పనులు ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ముస్లీం సోదరులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జాస్తిపల్లి, కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపించిందని, నాసిరకంగా నిర్మిస్తూ అధికారులు, కాంట్రాక్టర్ చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు, ప్రయాణీకులు, రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆ రహదారిని పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అట్టి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత గోవింద్రాల బంజరలో పర్యటించి బోడేపూడి వీరప్రతాప్ కుటుంబాన్ని పరామర్శించారు. మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, ఏపూరి మహేంద్ర కుమార్, అప్పన పిచ్చయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, శంషుద్దీన్, సీతారాములు, రవి, కోటయ్య, దొడ్డ వేణు, మాలోత్ బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుడు మృతి

మొదిగొండ, జనవరి 19, (ప్రభాతవార్త :
స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రధాన పాత్ర పోషించిన ఆవుల రామిరెడ్డి (89) గత కొంతకాలంగా అనారోగ్యానికి గురవడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందగా అనంతరం తన స్వగ్రామమైన బాణాపురం గ్రామానికి తీసుకువచ్చారని కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం మృతదేహానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు వట్టికూటి వెంకటేశ్వర్లు, ఉన్నాం పూర్ణచందర్‌రావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర్లు, తేజదర్మానాయక్, ఆవుల పెద్ద అప్పిరెడ్డి, పంద్రకొల రాంబాబు, వెంకటప్పయ్య, టీఆర్ఎస్ నాయకులు పచ్చ సీతారామయ్య, గ్రామ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## నేరాలు-దారుణాలు

## ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌నాయక్



వైరా, జనవరి19, (ప్రభాతవార్త):
వైరా నియోజకవర్గ కేంద్రంలో బాలికోన్నత పాఠశాల నందు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌నాయక్ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. రోడ్డు దాటేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్ గురించి వివరించారు. రోడ్లపై గల జీబ్రా లైన్స్ గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ నెల15వ తేది నుంచి ఫిబ్రవరి15వ తేది వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు నడిపేవారు అతివేగాన్ని నిరోధించి జాగ్రత్తలు పాటించాలని కోరారు. వాహనం నడిపే ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్లు, సీట్ బెల్టు ధరించాలని, వాహనాలను ప్రమాదాలు జరిగినప్పుడు అవి కాపాడతాయని వివరించారు. ప్రమాదాలు వెంటనే 100 డయల్‌కు ఫోన్ చేసి గాయపడ్డ వారిని వెంటను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బాసరలో ట్రిపుల్ ఐటి సీటు సాధించిన విద్యార్థులు



వైరా, జనవరి19, (ప్రభాతవార్త):
వైరా మండలం సిరిపురం(కెజి) ఉన్నత పాఠశాలలో చదివి పదో తరగతి 2019లో 10/10 పాయింట్లు సాధించి బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన నిరుపేద విద్యార్థి కోదూరి శివసాయికి ఖర్చులకై వైరా మండలం సోమవరం గ్రామానికి చెందిన ప్రముఖ నివాస భారతీయులు కొండబోలు సురేష్ గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్న ఆర్థిక సహాయం ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయులు సూర్యం ద్వారా పంపిన రూ. 15వేలను వైరా మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు శివసాయికి అందజేశారు. సిరిపురం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం ముజీబ్, ఉపాధ్యాయులు సూర్యదేవర సురేష్, బోనాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడినడ, వశ్రాం, ఉపేంద్రయ్య, పద్మావతి, అమరం, లతీఫ్, శివసాయి తల్లి పాల్గొన్నారు. శివసాయి బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని కొండబోలు సురేష్ కోరారు.





## ఓటర్‌ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఓటర్‌ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఈ నెల 20,21వ తేదీలలో మండలంలోని అన్ని బూత్ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ పీ.చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీన ముసాయిదా ఓటర్‌ల జాబితా అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులతో ప్రచురణ చేశామని, ది.01.01.2024 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, అందుకోసం ఫారం 6ను నింపి బూత్ లెవెల్ అధికారికి గాని, ఆన్‌లైన్ పోర్టల్ కానీ నమోదు చేసుకోవాలని, మరణించిన ఓటర్లు, డబుల్‌గా ఉన్న ఓటర్లు, గ్రామం నుండి శాశ్వతంగా వలస వెళ్ళిన ఓటర్ల జాబితా నుండి తొలగించుటకు ఫారం 7లో ధరఖాస్తు చేయాలని, ఓటర్ కార్డులో ఏమైనా తప్పులు ఉన్నా ఒక పోలింగ్ కేంద్రం నుండి, ఇంకొక పోలింగ్ కేంద్రానికి బదిలీ చేసుకోవాలన్న ఫారం 8లో ధరఖాస్తు సమర్పించాలని, ఈ నెల 20,21వ తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 02వ తేదీ వరకు స్వీకరించిన ధరఖాస్తుల విచారణ పూర్తి చేస్తామని, ఫిబ్రవరి 8వ తేదీన ఓటర్‌ల తుది జాబితా ప్రచురణ చేస్తామని దుమ్ముగూడెం తహసిల్దార్, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన దేవా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ, ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు, దుమ్ముగూడెం మండలానికి చెందిన కనుబుద్ధి దేవా శుక్రవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థికి అభినందనలు తెలిపారు. భద్రాచలంలో నియోజకవర్గంలో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులపై మహేష్‌కుమార్‌కు వివరించాడు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ మరమ్మత్తు పనులను పరిశీలించిన రావులపల్లి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ సందర్శించారు. పనులలో అలసత్వం వహించవద్దని, త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చొరవ చూపాలని సంబంధిత అధికారులను చరవాణి ద్వారా సంప్రదించి మాట్లాడారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు అకోజు సునీల్‌కుమార్, కోలా రాజు, ఐనాల రామకృష్ణ, తదితరులు ఉన్నారు.



## గిరిజన హస్టల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించండి

### -గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు సీఐటీయూ వినతి

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ పోస్టు మెట్రిక్ హస్టల్స్ పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన 18 నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయం ముందు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హస్టల్స్ డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డైలీవేజ్ కార్మికులకు ఏడు నెలల ఔట్ సోర్సింగ్ కార్మికులకు 18 నెలల జీతాలు చెల్లించకుండా తీవ్రమైన ఇబ్బందులకు ప్రభుత్వం గురి చేస్తుందని, వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. 2023 అక్టోబర్ 26వ తేదీ నుండి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు చెక్కును వెంటనే క్లియరెన్స్ చేయాలని, చెక్కును పాస్ చేసి వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ కార్యదర్శి బీ.మధు డిమాండ్ చేశారు. హస్టల్ వర్కర్‌లను సమస్యలను పరిష్కరించాలని ఆ వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ .. వారం రోజుల్లో వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే.బ్రహ్మాచారి అధ్యక్షతన వహించగా రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, వివిధ జిల్లాల నాయకులు, లక్ష్మణ్‌నాయక్, హీరాలాల్, కౌసల్య, పాయం ముత్తయ్య, తిరుపతమ్మ, నాగమణి, ముసలయ్య, రాజేష్, పాపారావు, జోడేలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం పలువురు విరాళాలు సమర్పించారు. ముందుగా రాజమండ్రి ధానవాయిపేటకు చెందిన గుండు వెంకట సుధీర్ రూ.1లక్ష విరాళం అందజేయగా అనంతరం చిత్తూరు జిల్లా చింతలపట్టడైనగర్‌కు చెందిన పీ.డీ.రఘురామన్, లోకేశ్వరి దంపతులు రూ.1,00,009లను విరాళంగా సమర్పించారు.



శ్రీస్వామివారి దర్శనార్థమై విచ్చేసిన వీరు ముందుగా విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, ఇన్స్‌పెక్టర్‌లు రామిరెడ్డి, శ్రీనివాసరావులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు అంతరాలయంలో దాతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో తీర్థప్రసాద వితరణ గావించారు.

## శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ ఇన్ గేట్ వద్ద గల శ్రీకనకదుర్గమ్మ వారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి ప్రాతఃకాలంలో అభిషేకం నిర్వహించి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని గోత్రనామార్చన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రాహుకాలంలో నిమ్మకాయ దీపాలను వెలగించి కోరికలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు విశ్వనాథశర్మ, దేవస్థాన అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ డైరీ, వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గల గిరిజన సంక్షేమ శాఖ డిడి మణెమ్మ చేతులమీదుగా ఆమె చాంబర్‌లో గురువారం టీఎస్‌యూటీఎఫ్ డైరీ, వాల్ క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బీ.రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిషోర్‌సింగ్, కృష్ణ, టీటీడబ్ల్యూఆర్ఈఐ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకన్న, రాష్ట్ర కోశాధికారి రవికుమార్, జిల్లా బాధ్యులు వెంకట్‌రెడ్డి, ఐటిడిఏ సబ్ కమిటీ కన్వీనర్ బాలు, జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, దుమ్ముగూడెం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, బూర్గంపహాడ్ ప్రధాన కార్యదర్శి రమేష్, భద్రాచలం అధ్యక్షుడు జే.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న జరిగే నగర సంకీర్తనలో పాల్గొనండి

### -డాక్టర్ జీ.వీ.వీ.సుదర్శనరావు, డా.జయభారతి,విజయ్‌గోపాల్

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

ఈ నెల 22వ తేదీన అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని అదే రోజు అనగా సోమవారం ఉదయం 4.30 నిమిషాల నుండి స్థానిక తాతగుడిసెంటర్ నుండి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం పట్టణ ప్రముఖ వైద్యులు డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు, డా.జయభారతి, కంచర్ల గోపన్న సేవా సమితి వ్యవస్థాపకుడు విజయ్‌గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ రామనామ నగర సంకీర్తన కార్యక్రమం తాతగుడి శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయం నుండి ప్రారంభమై రాజవీధి మీదుగా రామాలయం గిరిప్రదక్షణ చేసుకుని, తదనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని రామనామ సంకీర్తన ద్వారా బ్రిడ్జి సెంటర్‌లోని శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవాలయం వరకు వెళ్ళి తదనంతరం స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కావున యావన్మంది రామభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి రామయ్య కృప, కటాక్షాలు పొందాలని కోరారు.

# బిజెపి మతతత్వ విధానాలు వ్యతిరేకించాలి

### -సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి19,(ప్రభాతవార్త)




కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్, మతతత్వ విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆకుల రాజు, ముండా రాజన్న అధ్యక్షతన జరిగిన కార్మిక, కర్షక ఐక్యత సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 10సంవత్సరాలుగా కార్మికులు, రైతులు, శ్రామికులు, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కార్పోరేటర్‌లకు దానోహం చేస్తుందని ఆయన విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడంతో అనేకమంది ఉద్యోగాలు కోల్పోవల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా ధరల పెరుగుదలతో ప్రజలపై పెనుభారం పడిందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామి పథకాన్ని రద్దు చేయడం కోసం కుట్రలు పన్నుతోందని తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక,కర్షకులు ఐక్యమై ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, వ్యవసాయకార్మిక సంఘంజిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య,నల్లపుసుధాకర్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలి

### -పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలి -మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్,జనవరి19,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో పారిశుద్ధ్యపనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కమిషనర్ ప్రసన్నరాణితో కలసి ఆర్‌ఓబి బ్రిడ్జిపై పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందితో ఆర్‌ఓబి బ్రిడ్జిపై పనులను చేపట్టడం జరిగిందన్నారు. నెలలో రెండుసార్లు బ్రిడ్జిపై పరిశుభ్రత పనులు చేపట్టాలన్నారు. నిత్యం పర్యవేక్షిస్తూ రోడ్లపై చెత్తలేకుండా చూసుకోవాలని మున్సిపల్ కార్మికులకు సూచించారు. పట్టణ ప్రజలకు శుభ్రత విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డులో పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. సైడ్ డ్రైనేజిలో కూరుకపోయిన మట్టి, చెత్తను తొలగించి శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై అధికంగా దుబ్బదూళి ఉండడంతో ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారనే తపనతో ఎప్పటికప్పుడు దగ్గర ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్లు శ్రీహరి, రాజేష్, జవాన్లు శ్రీను, చిరంజీవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

వీర్నపల్లి, (ప్రభాతవార్త):

శాంతిబద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ అన్నారు. వీర్నపల్లి ఎస్సైగా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పలు రికార్డులు, నేరాల వివరాలను తెలుసుకున్నారు. సిబ్బందితో సమావేశమై మండల పరిస్థితిపై ఆరా తీశారు. బాధ్యతలు చేపట్టిన రమేష్ సిబ్బందితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

-మత్తుపదార్థాలకు బానిసలవ్వొద్దు

మత్తు పదార్థాలకు యువత బానిసలు కావొద్దని ఎస్సై రమేష్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. యాంటీ డ్రగ్ కమిటీలు మత్తు పదార్థాల నిర్మూలకు కృషి చేయా లని కోరారు. గంజాయితోపాటు మాదకద్ర వ్యాలను వినియోగించే వ్యక్తుల వివరాలు పోలీసులకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఏఎస్సై రాజిరెడ్డి, సిబ్బంది నర్సయ్య, ఆంజనేయులు



తదితరులు పాల్గొన్నారు.


# కల్తీ కల్లును నియంత్రించలేని ఎక్సైజ్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి

### - ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య డిమాండ్

గోదావరిఖని, (ప్రభాతవార్త).



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కల్తీ కల్లును అరికట్టలేని ఎక్సైజ్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య హాజరై మాట్లాడారు. నీరా, కల్లు అమ్మడానికి సొసైటీల అనుమతులు పొంది ఆర్థిక దురాశతో నిషేధిత డైజోఫాం, ఆల్ఫాజోలం, క్లోరోఫామ్ వంటి మత్తు పదార్థాలను కలిపి అమాయక ప్రాణాలను బలికుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 రోజులలో ముగ్గురు ప్రాణాలు ఈ కల్తీ కల్లుకు బలయ్యాయని అన్నారు. రామగుండం ప్రాంతంలో రెండు సొసైటీల ఆధ్వర్యంలో దాదాపు 12, 13 కల్లు డిపోలు నడుస్తున్నాయని, దురాశకు పోయి కల్తీ కల్లును ఈ డిపోలు అమ్మడం జరుగుతుందని, వీళ్ల ఇచ్చే మామూళ్లకు ఆశపడి ఎక్సైజ్ శాఖ అధికారులు కల్తీ కల్లుపై ఎలాంటి నియంత్రణ చేయకుండా పరోక్షంగా అమాయకుల ప్రాణాలు పోవడానికికారణం అవుతున్నారని ఆరోపించారు. గత ఆరు ఏడు సంవత్సరాలుగా ఇక్కడే ఎక్సైజ్ సిఐగా పాతుకుపోయిన ఖని ఎక్సైజ్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాదుల శివ, ఆసాల నవీన్‌తోపాటు రేణుకుంట్ల ప్రీతం, రాణవేణి సుదీర్ కుమార్, దబ్బెట గోపికృష్ణ, తదితరులున్నారు.




## బోనకల్ రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా మండల వాసులు



బోనకల్, జనవరి 19, (ప్రభాతవార్త)

సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో బోనకల్ మండల కేంద్రంలో గల రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోళ్ల భిక్షపతి, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరరావు, మండలాధ్యక్షులు వీరవనేని అప్పారావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ప్రయాణీకులు, ప్రముఖ వ్యక్తుల కేటగిరి కింద ఈ కమిటీలో సభ్యులుగా నియమించినట్లు సికింద్రాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐఎస్ఆర్ మూర్తి ద్వారా నియామక పత్రాలను పొందినట్లు తెలిపారు. తమకు వచ్చినటువంటి అవకాశాన్ని ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా ప్రయాణీకుల సౌకర్యం పని చేస్తామని ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించినటువంటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

## డిప్యూటీ సిఎం విక్రమార్కను కలిసిన మండల వాసులు



బోనకల్, జనవరి 19, (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ఆళ్లపాడు గ్రామశాఖ అధ్యక్షుడు బుంగ రాములు గోవిందాపురం ఆళ్లపాడు ఎంపిటిసి పారా శ్రీదేవి వెంకట మోహన్‌రావు సూచన మేరకు తెలంగాణ డిప్యూటీ సిఎం, ఆర్థిక, పవర్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను శుక్రవారం ప్రగతి భవన్‌లో కలిశారు. ఆళ్లపాడులో నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా ఆళ్లపాడు టు నారాయణపురం రోడ్డు, ఆళ్లపాడు టు రావినూతల బిటి రోడ్డు, గ్రామంలో సిసి రోడ్లు, యాదవ కమిటీ హాల్, హైస్కూల్ అప్‌గ్రేడ్ చేయడం, గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని డిప్యూటీ సిఎంకు విన్నవించారు.




# నేటి నుంచి ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించాలి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక అధికారి వికాస్‌రాజ్ ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఐడీవోసీ సమావేశ మందిరంలో మాట్లాడుతూ... ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కోసం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 8వ తేదీ వరకు నిర్వహించనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2024ను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, 18 సంవత్సరాలు వయస్సుకు జనవరి 1వ తేదీన అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని అన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలో భాగంగా జిల్లాలో 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ఓటుహక్కు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్‌స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, డాక్టర్ రాంబాబు, శిరీష, మంగీలాల్, కాశయ్యలు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:



సీఎంపీఎఫ్ పెన్షన్ ఆన్‌లైన్ సెటిల్‌మెంట్ చేసే విధానాన్ని అమలు పర్చడానికి, విధివిధానాలను చర్చించడానికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ జనరల్ సెక్రటరీ సింగరేణి కోలిండియా అనుబంధ అన్ని బొగ్గు సంస్థల డైరెక్టర్స్‌తో కూడిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ... సింగరేణి, కోలిండియా అనుబంధ అన్ని బొగ్గు సంస్థలు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సీఎంపీఎఫ్ క్లెయిమ్స్ అన్ని కూడా ప్రస్తుతం ఉన్న మాన్యువల్ విధానానికి స్వస్తి పలుకుతూ ఆన్‌లైన్ విధానం ద్వారా సెటిల్ చేయాలని, పైలెట్ ప్రాజెక్టుగా ఈ విధానం అమలు చేయడానికి సింగరేణి, ఎంసీఎల్ సంస్థలను ఎంపిక చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్య, కే.శ్రీనివాసరావు, ముకుంద సత్యనారాయణ, వేణుగోపాల్, డీవైపీఎంలు ప్రవీణ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన కాంట్రాక్టు కార్మికులు

కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని నూతన సీఎండీ బలరాం నాయక్‌ను సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులతో కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. నూతన సీఎండీకి కార్మికులంతా గులాబీ పువ్వులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బి. మధు, దూలం శ్రీనివాస్, నర్సరీ, ఎస్ అండ్ పీసీ, బెల్టు క్లీనింగ్, సేల్ పికింగ్, రోడునడ క్లీనింగ్, హౌస్ కీపింగ్, సివిక్, ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఇంట ఎమ్మెల్యేకు తేనేటి విందు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 19 - ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇటీవల లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురం పంచాయతీలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు ఇంట ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తొలిసారిగా తమ ఇంటికి రావడంతోసర్పంచ్ దంపతులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె వారితో కొద్దిసేపు మాట్లాడారు.



## కొత్తగూడెం క్లబ్‌లో కథా కవితా కార్యశాల పోటీలు

కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో శుక్రవారం బాలోత్సవ్ చిల్డ్రన్స్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కథ కవిత కార్యశాల పోటీలను డీఈవో వెంకటేశ్వర చారీ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. బాలోత్సవ్ కార్యక్రమాలు సామాజిక మార్పునకు, పురోగతికి ఉపకరిస్తాయని అన్నారు. ఇందులో భాగంగానే సాహిత్యం ప్రధాన భూమిక పోషిస్తుందని వివరించారు. బాలబాలికలలో సాహిత్య అభిలాషను కలిగించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ కవి దివి కుమార్, రామకృష్ణారెడినడ, మన్నె ఏలియా, స్వర్ణ కిలారీ, కోసూరి రవికుమార్, కటుకోజ్వల రమేష్, మధుసూధన్‌రావు, సూర్యనారాయణ, మల్సూర్‌లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని భద్రాచలం విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పట్టణంలో మొత్తం కరెంటు లైన్‌లకు తగిలే చెట్లు కొట్టుటకు, లైన్ల మరమ్మత్తులు చేయుటకు గాను ఈ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. కావున పట్టణ వాసులు గమనించి సహకరించాలని కోరారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి సరఫరా చేసేందుకు గుత్తేదారుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

### -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలలకు, వసతి గృహాల 10వ తరగతి విద్యార్థులకు కావాల్సిన ఎగ్జామ్ పాడ్, గ్రాఫ్ బుక్, మ్యాప్ పాయింటింగ్ బుక్, పెన్నులు, పెన్సిళ్ళు, నోట్ పుస్తకాలు, జామెట్రీ బాక్స్, చేతి గడియారాలు మొదలగు వస్తువుల సరఫరా నిమిత్తం సీల్డ్ షార్ట్ టెండర్‌లు కోరుతున్నామని, ఇట్టి షార్ట్ టెండర్ నందు పాన్ కార్డు, టిన్ కార్డ్ నెంబర్‌లు, బ్యాంకు ఖాతా కలిగిన వారు టెండర్‌లో పాల్గొనవచ్చునని ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి కల టెండర్‌దారులు, ఉపసంచాలకులు (గి.సం) శాఖ ఐటిడిఏ భద్రాచలం వారి కార్యాలయం నుండి 20.01.2024 నుండి 27.01.2024, మధ్యాహ్నం 3 గంటల వరకు షార్ట్ టెండర్ షెడ్యూల్ పొందవచ్చునని, షార్ట్ టెండర్ షెడ్యూల్ ధర రూ.2వేలు ఉపసంచాలకులు (గి.సం) శాఖ ఐటిడిఏ భద్రాచలం పేరున ఎస్‌బీఐ భద్రాచలం నందు చెల్లుబాటు అయ్యే విధంగా డ్రాఫ్ట్ సమర్పించి పొందవచ్చునని, ధారావత్ సొమ్ము రూ.50వేలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో షార్ట్ టెండర్ షెడ్యూల్‌తో పాటుగా టెండర్ బాక్స్ నందు సమర్పించాలని తెలిపారు. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్ ఆఖరి తేదీ జనవరి 27,2024 సాయంత్రం 5 గంటలలోపు ఉపసంచాలకులు (గి.సం)శాఖ, ఐటిడిఏ భద్రాచలం వారి కార్యాలయం టెండర్ బాక్స్ నందు సమర్పించాలని సూచించారు. ఈ నెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు అధికారి హాజరైన టెండర్‌దారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోబడునని వెల్లడించారు.

## ఈ నెల 22న శ్రీరాముల వారి రథయాత్ర



చర్ల, ప్రభాతవార్త : అయోధ్యలో 22వ తేదీన బాలరాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా, చర్ల మండలంలో మండలంలో ఉన్న అన్ని ఆలయ కమిటీల ఆధ్వర్యంలో పాత చర్లలోని శ్రీసీతారామలక్ష్మణ భక్తాంజనేయస్వామి వారి ఆలయం కమిటీ అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీరామచంద్రుల రథయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. చర్లలోని శ్రీసీతారామలక్ష్మణ భక్తాంజనేయస్వామి వారి ఆలయం నుండి ఈ రథయాత్ర ప్రారంభం అవుతుందని, అత్యంత వైభవంగా మేళతాళాలు, భాజభజంత్రీలతో స్వామివారిని పురవీధుల్లో ఊరేగించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని, శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించాలని తెలియజేశారు.

# రేపు జరిగే రథయాత్రను జయప్రదం చేయండి

## - చాంబర్ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్



*పాల్వంచ, జనవరి 19 - ప్రభాతవార్త:* పాల్వంచ భజన మందిరంలోని శ్రీ సీతారామా ఆలయంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారాముల వారి రథయాత్రను వేల మంది భక్తులతో జయప్రదం చేయాలని, వరనతక సంఘం, వాసవీ క్లబ్, ఆర్యవైశ్య మహాసభ వీరంతా కలిసి శ్రీరామసేవ సేవా వాహిని కార్య నిర్వాహకుల సమక్షంలో విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్, రథయాత్ర కార్యనిర్వాహక సభ్యులు వేణు అయ్యగారు, పెండ్యాల రోజాలక్ష్మిలు మాట్లాడుతూ... రాష్ట్రంలోనే కనీవినీ ఎరుగని రీతిలో పూరిజగన్నాథ్ రథయాత్రను గుర్తుకు తెచ్చేలా అయోధ్య శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ముందు రోజు పాల్వంచలో అల్లూరి సెంటర్ నుంచి మార్కెట్ పురవీధుల గుండా బస్టాండ్ మీద నుంచి అయ్యప్ప స్వామి టెంపుల్ వరకు రథయాత్ర కొనసాగుతుందని, ఈ రథయాత్రలో కోలాటం భరతనాట్యం, భక్తి గీతాలు, వంద మంది అయ్యవార్లతో పూజలు అనేక వేల మంది భక్తుల మధ్యలో కమనీయంగా వైభవంగా ఈ రథయాత్ర జరుగుతుందని అన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వరిగడ్డివాము దగ్ధం

### - సుమారు రూ.1.50 లక్షల నష్టం

*పాల్వంచ క్రైం, జనవరి 19 - ప్రభాతవార్త:*



వరిగడ్డి వాము దగ్ధమైన సంఘటనతో రైతుకు సుమారు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లింది. స్థానికుల కథనం ప్రకారం... పాల్వంచ వికలాంగుల కాలనీకిచెందిన ముద్దా వెంకటేశ్వర్లు తన పశువుల కోసం శుక్రవారం ఇతర ప్రాంతాలకు వెళ్లి లారీలో వరిగడ్డిని తెచ్చాడు. లారీలో నుంచి వరిగడినడ అన్‌లోడ్ చేసే సమయంలో పక్కనే ఖాళీ స్థలంలో వామి వేశాడు. ఏం జరిగిందో ఏమో కానీ కొద్దిసేపటి తర్వాత వరిగడ్డివాము దగ్ధమౌతుండటంతో ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాడు. రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. కానీ అప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గుర్తు తెలియని వ్యక్తులు వరిగడ్డి వామికి నిప్పంటించి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## అమ్మవారికి పంచామృతాభిషేకం

*పాల్వంచ అర్బన్, జనవరి 19 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం వైభవంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. అమ్మవారి జన్మస్థలం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు సందుపట్ల శ్రీనివాసరెడ్డి, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, బేతంశెట్టి విజయ్‌కుమార్, పాయం పాపయ్యదొర, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా 327 యూనియన్ డైరీ ఆవిష్కరణ

*పాల్వంచ అర్బన్, జనవరి 19 - ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ కల్యాణ మంటపంలో పాల్వంచ కేటీపీఎస్ టీఎస్ఈఈ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 327 యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాదం రామకృష్ణ ఆధ్వర్యంలో టీఆర్‌వీకేఎస్ యూనియన్‌లోని కొందరు నాయకులు డోలి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంగీలాల్, జెన్కో వైస్ ప్రెసిడెంట్ మేదర రమేష్, రీజినల్ సెక్రటరీలు, 5,6 దశల లింగయ్యలు యూనియన్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, జాలె కరుణాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అద్దె వాహన యజమానులు, డ్రైవర్లతో యాజమాన్యం చర్చలు

*కొత్తగూడెం, జనవరి 19 - ప్రభాతవార్త:* సింగరేణి ప్రస్తుత సీఎండీ బలరాం ఈ నెల 13వ తేదీన గోదావరిఖని, శ్రీరాంపూర్ ఏరియాల్లో పర్యటిస్తున్న సమయంలో కన్వేయన్స్ వెహికిల్స్ యజమానులు, డ్రైవర్లు ఇచ్చిన వినతుల దృష్ట్యా శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయం హెచ్ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో సింగరేణి యాజమాన్యం సింగరేణి వ్యాప్తంగా ఉన్న అద్దె వాహనాలు నడిపే అన్ని ఏరియాల భూ నిర్వాసిత అద్దె వాహన యజమానులు, డ్రైవర్లతో వారి సమస్యలపై సుధీర్ఘంగా చర్చించారు. యాజమాన్యం అద్దె వాహన యజమానులు ఇచ్చిన మెమోరాండంపై వారితో చర్చించి డిమాండ్లను పరిశీలిస్తామని తెలిపారు. సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ, జీఎంలు జక్కం రమేష్, జగన్ మోహన్‌రావు, జీఎం పర్సనల్ హనుమంతరావు, డీజీఎం పర్సనల్‌లు అజయ్‌కుమార్, వైవీఎల్ ప్రసాదరావు, డీజీఎంలు బీడీవీ వరప్రసాద్, శ్రీహరి, వెంకయ్య, డీజీఎం లక్ష్మీనారాయణ, రామశేషయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఇందిరాగాంధీ విగ్రహం ప్రతిష్టించేలా చర్యలు తీసుకోవాలి

### - డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

*పాల్వంచ, జనవరి 19 - ప్రభాతవార్త:*



పాల్వంచ దమ్మపేట సెంటర్‌లో రోడ్డు వెడల్పు సందర్భంగా తొలగించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించేలా చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్నగౌడ్, ఎల్‌డీఎం కో ఆరినడనేటర్ బదినద కిషోర్, కాంగ్రెస్ నాయకులు చాంద్‌పాషా, కందుకూరి రాము, సూర్యకిరణ్, చెన్నూరి రాము, పులి సత్యనారాయణ, భాస్కర్, మదు, ప్రవీణ్, వీరకుమార్, వీరు, దస్తగిరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన పట్ల హర్షం : పేటేటి

*ములకలపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ రాష్ట్ర, కేంద్ర కమిటీలు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసిన మహేష్‌కుమార్ గౌడ్, బల్మూర్ వెంకట్‌లను ప్రకటించడం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారిని గుర్తించి అభ్యర్థులుగా ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కొప్పుల రాంబాబు, బుగ్గరావు సత్యనారాయణ, అనంతుల సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలకుర్తి రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.జహీర్, కారం నాగేశ్వరరావు, మడకం శ్రీనివాస్, సడియం సురేష్, సడియం రమేష్‌లు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో ఆటల పోటీలు

*కొత్తగూడెం లీగల్, జనవరి 19 - ప్రభాతవార్త:*



జిల్లా కోర్టు భవన సముదాయంలో నిర్వహించిన ఆటల పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు భవన సముదాయం ప్రాంగణంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాలకు ఆటల పోటీలను ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, దుంద్ర రమేష్, రావిలాల రామారావు, యుగేందర్, మనోరమ, అన్నపూర్ణ, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# 'గోంగూర'లో... సిగరెట్ సూఫ్...!

- అవాక్కైన దంపతులు...
- ఇదేమిటని అడిగితే సరైన సమాధానం చెప్పని హోటల్ యాజమాన్యం
- కొత్తగూడెంలో కనిపించని ఫుడ్ఇన్‌స్పెక్టర్
- మామూళ్లకు అలవాటు పడ్డారంటూ ప్రజల ఆరోపణలు
- నాసిరకం ఫుడ్ అందించే హోటళ్లపై చర్యలు తీసుకోవాలి
- ఇలా ఎన్ని జరిగినా హోటల్ యాజమాన్యాల తీరుమారదా..?
- ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ శ్యాంకుమార్ డిమాండ్








కొత్తగూడెం, జనవరి 19 – ప్రభాతవార్త:

"మనం ఇప్పటి వరకు ఎన్ని హోటళ్లకు వెళ్లినా... ఎన్నిసార్లు చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీ, ఫిష్ బిర్యానీ...రొయ్యల వేపుడు, చికెన్ 65, తందూరి చికెన్, దమ్ బిర్యానీ..." ఇలా ఎన్నో రకాల బిర్యానీలు ఆర్డర్ చేసుకొని మరీ తినే ఉంటాం... కానీ ఎప్పుడూ ఇలాంటి సూఫ్‌లు ఎక్కడ దొరకవండోయ్... ఎందుకంటే ఇక్కడ అందరూ అవాక్కయ్యేలా ఓ సూఫ్ వడ్డించారు... అసలు మనం ఎప్పుడూ.. ఎవరూ కనీ వినీ ఎరుగని విధంగా ఆ సూఫ్ తయారు చేశారండోయ్... అయినా పెద్దపెద్ద హోటళ్లలో, రెస్టారెంట్‌లలో చిన్న చిన్న ఫంక్షన్లలో వంటలు వండే వంటవాళ్లను ఎందుకు పెట్టుకుంటారండి...ఎంతో నేర్పరులైనా, అనుభవం కలిగిన, పెద్ద పెద్ద సిటీలలో ఉండే హోటళ్లలో వంటలు చేసిన అనుభవం ఉన్న సెఫ్‌లనే నియమించుకుంటారు... అయితే ఆ సెఫ్‌లు వండారో, లేదా ఎవరు తయారు చేశారో కానీ ఇలాంటి వింతైనా... వెరైటీ సూఫ్ ఎవరి ఊహలకు అందని విధంగా ఉందండోయ్... అసలు దాని గురించి తెలిసిన వాళ్లు అవాక్కయ్యారు.. అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది... ఎవరైనా సూఫ్ అంటే కూరగాయలతోనే తయారు చేస్తారు.. లేదా వెరైటీగా అంటే నాన్‌వెజ్‌తో తయారు చేయొచ్చు కానీ... ఈ హోటల్‌లో మాత్రం ఆ సూఫ్ కూరగాయలు కాదు... నాన్‌వెజ్ కాదు... సిగరెట్‌తో తయారు చేశారేమో... అందుకే అందరూ షాక్ అవుతున్నారు... అయితే సిగరెట్ సూఫ్ ఎలా తయారు చేశారో ఏమో కానీ తిన్న వాళ్లు మాత్రం వాంతులు చేసుకున్నారు... ఇదేంటి సూఫ్ తింటే వాంతులు ఎలా చేసుకున్నారని డౌట్ పడుతున్నారా... అదే నిజమండి... కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న 'గోంగూర' రెస్టారెంట్‌లో శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది...

'మనం ఎక్కువగా... ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో... సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతున్న వాయిస్ అందరికీ తెలిసే ఉంటుంది... ఏదైనా ఒకటి మన ఊహలకు మించి జరిగితే అప్పుడు వెంటనే ఆ వాయిస్‌తో అందరూ మీమ్స్ చేసి రీల్స్ పెట్టడం సహజమే... ఇప్పుడు ఈ సంఘటన గురించి తెలిసిన వారంతా అదే చెప్పక తప్పడం లేదు... " హే... హే ప్రభు.. హే హరి రామ్ కృష్ణ జగన్నాథమ్ ప్రేమానంద్.. యే క్యా హువా... పలాంగ్ పే పానీ ఆగయా... గంచా బీ ఖుల్ గయా మేరా..." అని చెప్పక తప్పడం లేదు... శుచిగా, శుభ్రంగా వండి పెడతారని... మంచి టేస్టు దొరుకుతుందని, ఇంట్లో రోజూ వండుకొని తింటున్నాం కదా... సరదాగా అలా హోటల్‌కి వెళ్లి తినేసి వద్దామని అనుకునే వాళ్లు ఒకసారి మీరు ఇచ్చిన ఆర్డర్... వచ్చిన ఫుడ్‌ను ఒకసారి పరిశీలించుకొని తినడం మంచిదని ఈ సంఘటనే చెప్తోంది.

**– 'గోంగూర'లో... సిగరెట్ సూఫ్...!!!**

కొత్తగూడెం పట్టణంలోని ఎంజీరోడ్ పక్కన లేపాక్షి సందులో ఉన్న 'గోంగూర' హోటల్‌లో భోజనం చేయడానికి శుక్రవారం సుజాతనగర్ మండలం పాత అంజనాపురం గ్రామానికి చెందిన ఓ దంపతులు వెళ్లారు. తమ పాపను స్కూల్‌లో జాయిన్ చేయించేందుకు వచ్చి మధ్యాహ్నం కావడంతో భోజనం చేద్దామని గోంగూర హోటల్‌కు వెళ్లారు. అయితే వారు చికెన్ బిర్యాని, దమ్ బిర్యానీ ఆర్డర్ చేసుకున్నారు. చికెన్ బిర్యానిని ఇద్దరికి వడ్డించిన తర్వాత వారు తింటుండగా సదరు వ్యక్తి భార్య సూఫ్ వడ్డించుకొని రెండు ముద్దలు తిన్నారు. అయితే ఆ సూఫ్‌లో ఏదో ఒక పీస్ వచ్చిందని చూసి అదేదో చికెన్ పీస్ అయి ఉంటుందని భావించి నోట్లో పెట్టి కొరికింది... అయితే అదేదో వింతగా ఉందని చెప్పి వెంటనే తన భర్తకు ఇచ్చేసింది... దాన్ని అతను తన నోటిలో నమిలాడు. ఇదేంటి మెత్తగా ఉందని చూసి బయటకు తీసి వాసన చూశాడు. సిగరెట్ స్మెల్ రావడంతో పక్కన పడేశాడు. అది సిగరెట్ అని చెప్పడంతో అది విన్న అతని భార్య వికారంతో వాంతులు చేసుకున్నారు. వెంటనే హోటల్‌లో ఉన్న వారిని పిలిచి తమ సూఫ్‌లో సిగరెట్ ఎలా వచ్చిందని ప్రశ్నించగా... మాదే తప్పు... ఆర్డర్ తప్పుగా వచ్చింది... మీకు వేరే ఫుడ్ వడ్డిస్తామంటూ చెప్పారు. వెంటనే ఈ విషయం తెలుసుకున్న స్థానికులు కొందరు అక్కడికి వెళ్లి హోటల్ యజమానిని ప్రశ్నించగా తమకేమీ తెలిదన్నట్లు చెప్పున్నారు. అయితే తిన్న వాళ్లే తమ సూఫ్‌లో లేదా ఫుడ్‌లో సిగరెట్ పెట్టి ఇలా చేస్తున్నారంటూ చెప్పకనే చెప్పున్నారు. తమ హోటల్‌లో పనిచేసే వారు ఎవరూ సిగరెట్ తాగరని, అలాంటివి ఇక్కడ ఉండవని బుకాయిస్తున్నారు. అయితే వ్యవసాయ పనులు చేసుకునే దంపతులు తమ బిడ్డను స్కూల్‌లో జాయిన్ చేయించి ముగ్గురు కలిసి బిర్యాని తిందామని వస్తే ఇలా జరిగిందేంటని వారు ఆవేదన చెందుతున్నారు. ఉదయం నుంచి తన భార్య ఏమీ తినలేదని, మధ్యాహ్నం సమయంలో ఎక్కువ ఆకలిగా ఉందంటే హోటల్‌కు వచ్చామని, ఇలా జరగడం వల్ల తన భార్య నాలుగైదు సార్లు వాంతులు చేసుకొని నీరసించిందని, అదే తన బిడ్డ తిని వాంతులు చేసుకుంటే అప్పుడు పరిస్థితి ఎలా ఉండోదనని సదరు వ్యక్తి బాధపడుతున్నాడు. వీరి పక్క టేబుల్‌పై ఉన్న దంపతులు కూడా ఈ సంఘటన చూసి వారు కూడా తినకుండానే వెళ్లిపోయారు.

**– ఇలా ఎన్ని జరిగినా హోటల్ యాజమాన్యాల తీరుమారదా..?**

ఒకటి కాదు... రెండు కాదు... ఇప్పటి వరకు ఇదే హోటల్ కాదు... పట్టణంలో ఉన్న మరికొన్ని హోటళ్లలో కూడా ఇలాంటివి జరగడం సర్వ సాధారణమే అవుతోంది. ఈ విషయాలన్నీ బయటికి చెప్పినా కానీ హోటళ్ల యాజమాన్యాల తీరు మాత్రం మారడం లేదు. గత ఏడాది వేసవిలో ముగ్గురు ఫ్రెండ్స్ బిర్యాని తింటుంటే పెరుగులో బొద్దికనో ఏదో వచ్చిందని... ఇలా ఎన్నోసార్లు జరుగుతూనే ఉన్నా కానీ హోటల్ యాజమాన్యాల ప్రవర్తనలో మార్పు రావడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎంతో సంతోషంగా, ఏదైనా ఒక వేడుక ఉన్నప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి భోజనం చేసే వారికి ఇలాంటి చేదు అనుభవాలు ఎదురైతే ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు. తమ ఆరోగ్యాలతో ఎందుకు చెలగాటమాడుతున్నారని నిలదీస్తున్నారు. అసలు నాణ్యమైన వస్తువులతోనే ఫుడ్ తయారు చేస్తున్నారా లేదా నాసిరకమైన వాటితోనే వండి పెడుతున్నారో తెలియడం లేదని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు హోటళ్లకు వెళ్లి భోజనం చేయాలంటేనే భయమేస్తోందని పట్టణ వాసులు చెప్పున్నారు. గతంలో ఇదే హోటల్‌పై మున్సిపల్ అధికారులు జరిమానాలు విధించినా కానీ తీరు మారడం లేదు.

**– కొత్తగూడెంలో కనిపించని ఫుడ్ఇన్‌స్పెక్టర్**

'ఫుడ్ ఇన్‌స్పెక్టర్' ఈ పదం వినడమే తప్ప... ఆ అధికారి ఎవరో... ఎలా ఉంటారో కూడా తెలియని చాలా మంది చెప్తున్నారు. ఎందుకంటే నాసిరకం వంటలు, ఇలా వంటల్లో ఏదోఒకటి బయట పడటం, దాని వల్ల తినేవారు ఇబ్బందులు పడుతున్నారని చెప్పినా కానీ ఆ అధికారిలో మాత్రం ఎలాంటి చలనం రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. హోటల్ మూసివేసే సమయంలో వచ్చి తనకు రావాల్సిన మామూళ్లను తీసుకొని వెళ్తున్నారేమో అందుకే ఇలాంటివి జరుగుతున్నా ఆ అధికారి దర్శనం మాత్రం కలగడం లేదని ప్రజలు యద్దేవ చేస్తున్నారు. చిన్న చిన్న తోపుడు బండ్లు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు చేసే అధికారులు, నాసిరకం వస్తువులు వాడొద్దని చెప్పే వారు పెద్ద పెద్ద హోటళ్లు, రెస్టారెంట్‌లపై ఎందుకు దాడులు చేయడం లేదని నిలదీస్తున్నారు. క్వాలిటీ చెక్ చేయకుండానే అన్ని బాగున్నాయని సర్టిఫై చేయడం వల్లనే హోటళ్ల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోందని ఆరోపిస్తున్నారు.

– ఈ విషయంపై హోటల్ యజమానిని వివరణ కోరగా... తమ వద్ద పనిచేసే వాళ్లు ఎవరూ సిగరెట్ తాగరని, అలాంటి వాళ్లను పనిలో కూడా పెట్టుకోమని అన్నారు. అయితే ఇలా ఎలా జరిగిందో తమకు కూడా అర్థం కావడం లేదు. ఈ విషయంపై విచారిస్తాం, మరోసారి ఇలా కాకుండా చూస్తాం.

**– ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలి : ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్ శ్యాంకుమార్**

సూఫ్‌లో సిగరెట్ వచ్చిందన్న విషయం తెలుసుకున్న నేను వెంటనే గోంగూర హోటల్‌కు వెళ్లాను. బాధితులతో మాట్లాడాను. అసలు విషయం తెలుసుకున్నాను. వారు తిన్న ప్లేట్‌లో ఉన్న సిగరెట్ ముక్కను చూసి నేను షాక్ అయ్యాను. ఇదేమిటని హోటల్ యజమానిని అడిగితే మా దగ్గర సిగరెట్ తాగే వారు లేరు.. ఇలా ఎలా జరిగిందో అర్థం కావడం లేదని చెప్పున్నారు. ఎప్పుడూ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ చూసి పరిశీలించాల్సి ఉంటుంది. కానీ సదరు అధికారి ఎప్పుడూ రాడు. వచ్చినా హోటళ్లు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసీ చూడనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన హోటళ్ల యాజమాన్యాలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దాడులు చేసి హోటళ్లలో ప్రజలకు నాణ్యమైన భోజనం, తినుబండారాలు అందేలా చర్యలు తీసుకోవాలి.

## అమ్మ ప్రేమకన్నా గొప్పది అంగన్‌వాడీల సేవ

**– కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



లక్ష్మీదేవిపల్లి, జనవరి 19 – ప్రభాతవార్త:

చిన్నారుల ఆలనా పాలనలో తల్లి ప్రేమను మైమరిపించే గొప్ప సేవలు అంగన్‌వాడీ కేంద్రంలోని ఉపాధ్యాయులదే అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా శిశు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా ప్రభుత్వం మార్చినందున ఉత్తర్వులు ప్రతులు అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అంగన్‌వాడీ సిబ్బంది సేవలను అభినందించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని బాధ్యతలను అంగన్‌వాడీ సిబ్బంది ఎంతో నేర్పుతో, ఓపికగా చేస్తుంటారని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే చాలా బాధ్యతాయుత పోస్టుల్లో ఉన్నారని చెప్పారు. 3 నెలల నుంచి 6 సంవత్సరాలున్న వయస్సు ఉన్న చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఉంటారని, బాల్యం నుంచే సంస్కారం నేర్పే బాధ్యతలు అంగన్‌వాడీ సిబ్బంది తీసుకున్నారని అన్నారు. ఎంతో ఓర్పుతో చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారాన్ని అందిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర పోషిస్తున్నారని బాధ్యతలు మీపై ఉన్నాయని అన్నారు. గర్భిణీ స్థాయి నుంచి బాలింతల వరకు మీ సేవలు ఎంతో విలువైనవని చెప్పారు. మీరు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుపడుతుందని అన్నారు. చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత మీపై ఉందని అన్నారు. వేతన పెంపుదల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మినీ నుంచి ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా ఏర్పాటు కావడం వల్ల టీచర్లకు సహాయకులు సైతం ఉంటారని అన్నారు. ఆడపిల్లలు సరస్వతి, మహాలక్ష్మీ, గృహలక్ష్మీ తదితర దేవతామూర్తులని, మహిళా సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ... గర్భిణీ నుంచి ప్రసవం వరకు అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు. జిల్లాలోని 626 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా ప్రీ స్కూల్, పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు ద్వారా గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తూ ఆరోగ్యవంతమైన సమసమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మహిళా సంక్షేమాధికారి వేల్పుల విజేత, సీడీపీవోలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

## నాణ్యమైన మిర్చికి ధర తగ్గిస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం,జనవరి 19, ప్రభాతవార్త ః మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేండర్లు మోసం చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి, మిర్చి కొనుగోళ్ళను తనిఖీ చేశారు. అనంతరం మిర్చి రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంత మేర దిగుబడి వచ్చింది..? ఎంత ధర వస్తుంది..? అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాణ్యమైన మిర్చికి ధర తగ్గిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్కెటింగ్ సంచాలకులు, ఉన్నతాధికారులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కి వచ్చి మిర్చి ధర విషయమై చర్యలు చేపటిప్టనట్లు తెలిపారు. నాణ్యత మేరకు ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్నట్లు, ఇట్టి విషయమై ముగ్గురు వ్యవసాయ అధికారులు, తాల్, వైరస్ నాణ్యత ప్రమాణాల పరిక్షకు ఉద్యానవన శాఖ నుంచి సాంకేతికున్ని వ్యవసాయ మార్కెట్‌లో నియమించినట్లు, వీరు మార్కెట్‌లో రైతుకలు పూర్తి సమయం అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం జెండా పాట రూ. 20వేలు ఉండగా శుక్రవారం రూ. 20వేల 5వందలకు ధర పలికిందన్నారు. గురువారం రూ. 21వేల 3వందల ధర పలికినట్లు ఆయన తెలిపారు. వైరస్, తుపాను వల్ల నాణ్యత తగ్గిన మిర్చి రూ. 13వేల నుండి రూ. 17వేల ధర వచ్చిందన్నారు. ధాన్య కొనుగోలులో మిర్చి కొనుగోలులో తేమ శాతంపై చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యత పేరుపైన రైతులను ట్రెండర్లు నష్టపరిస్తే చర్యలు తప్పవని, వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీం, పడీ ఎంఐపి రమణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు, అధికారులు పాల్గొన్నారు.

## అవినీతికి మరోపేరు... మైనింగ్, టీఎస్ఎండీసీ శాఖలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రతి రోజు సామాజిక మాధ్యమాల్లో కాని, మీడి యా మాధ్యమాల్లో కానీ, ప్రభుత్వ కార్యాలయాల్లో కానీ ఇసుక, మట్టి, మెటల్ వంటి అక్రమ క్వారీలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుందని ఫిర్యాదులు వస్తూనే ఉంటాయి. అయి నా ఇక్కడ శాఖ అధికారులు అట్టి ఫిర్యాదులనే ధనార్జనకు మూలాలుగా భావిస్తున్నారని వినిపి స్తున్నాయి. ప్రభు త్వ శాఖల్లో అతి ముఖ్యమైన రెవెన్యూ, పోలీసు శాఖల లో తరుచూ బదిలీలు నిర్వహించే ప్రభుత్వం ఆర్థి క పర మైన సంబంధాలు కలిగిన మైనింగ్, టీఎస్ఎం డీసీ శాఖలోని అధికా రులను బదిలీ చేయకపో వడంపై ప్రజా ప్రతినిధులకు, ఈ శాఖల అధికారులకు సంబం ధాలు ఉన్నాయా అనేకోణంలోప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**-ప్రభుత్వం మారినా .. ప్రక్షాళనకు నోచుకోని కార్యాలయాలు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ జిల్లాలోని మైనింగ్,టీఎస్ఎండీసీ శాఖల అధికారులు అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో అనేక మైనింగ్, టీఎస్ఎండీసీ శాఖలలో అక్రమాలకు సహాయ సహకారాలు అందించారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇటీవల కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నా ఇసుక క్వారీలపైన, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలపైన కేసులు పెట్టాల్సిందిగా ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. దీనితో జిల్లా వ్యాప్తంగా 90 శాతం ఇసుక రవాణా నిలిచిపో యినట్లు సమాచారం. ఇంత కాలం ఈ అక్రమాలకు అండగా ఉన్న అధికారులు సంవత్సరాల తరబడి ఈ కార్యాలయంలో విదులు నిర్వహిస్తున్నా బదిలీలు చేస్తూ కార్యాలయ ప్రక్షాళన చేయకపోవడంపై ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఇసుక తరలింపు తాత్కాలికంగా మందగించడంతో భద్రా ద్రి సరిహద్దులోని ఆంధ్ర ప్రాంతమైన గుండాల ఇసుక ర్యాంపు నుండి వందల సంఖ్యలో అక్రమంగా ఇసుక తెలంగాణలో ప్రవేశిస్తున్నా అధికారులు చూసి, చూడనట్లు ప్రవర్తిస్తున్నారని,గత గురువారం రాత్రి సుమారు 30 నుండి 40 వరకు నకిలీ వేబిల్‌లతో ప్రయాణిస్తున్న లారీలను బూర్గంపహాడ్ మండలం మొరంపల్లిబంజర చెక్‌పోస్టు వద్ద చెక్‌పోస్టు సిబ్బంది అడ్డుకున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్రమ ఇసుక రవాణాకు సహరిస్తున్న అధికారులు వాహనాలపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**-అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్న ఇసుక మాఫియా ?**

ఇసుక,మెటల్ మాఫియాకు అండదండలు అంది స్తున్న స్నేహపూర్వకంగా ఉంటున్న అధికారులను కాపాడుకోవడానికి మాఫియా పెద్దలు రంగంలోకి దిగి ప్రజాప్రతినిధులతో మంతనాలు జరిపి ఉన్నత స్థాయి అధికారులపై ఒత్తిళ్ళు తెస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంవత్సరాల తరబడి కార్యాలయంలో తిష్టవేసిన అధికారులను బదిలీ చేసి అక్రమ ఇసుక వ్యాపారాన్ని అడ్డుకుంటారని జిల్లా మంత్రులను ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త : 2024 -2025 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ జూనియర్ కళాశాల ఖమ్మం, సీఈవో దమ్మపేట, సీఈవో కిన్నెరసాని, సీవోఈ భద్రాచలంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థుల నుండి మాత్రమే అంతర్జాలం (ఆన్‌లైన్) ద్వారా దరఖాస్తులు కోరబడుతున్నాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం ప్రతీక్‌జైన్, ఖమ్మం రీజియన్ గిరిజన గురుకుల విద్యాలయాల ప్రాంతీయ సమన్వయాధికారి (ఆర్‌సిఓ) తునికి వెంకటేశ్వరరాజు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మార్చి -2024లో 10వ తరగతి పరీక్షలకు హాజరు కాబోవు విద్యార్థులు మాత్రమే తమ దరఖాస్తులను ది.05.02.2024లోపు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుకోవాల్సి ఉంటుందని, ధరఖాస్తు చేసుకొన్న విద్యార్థులకు పై కళాశాలలన్నింటికి ఒకే ప్రవేశ పరీక్షను అనగా లెవెల్ -1, ది.18.02.2024న, లెవెల్ -2ను 10.03.2024న నిర్వహిం చబడునని, ఈ కళాశాలల నందు ప్రవేశం పొందిన విద్యార్థులకు అన్ని ఉచిత సౌకర్యాలతో పాటు ఐఐటీ/జేఈఈ/నీట్/ఎంసెట్/క్లాట్ ఎంసెట్‌లలో సీట్లు పొందుటకు అవసరమైన ప్రత్యేక కోచింగ్, స్టడీ మెటీరియల్, ప్రత్యేక ప్రణాళికలతో నిష్ణాతులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడునని తెలియజేశారు. ఈ కళాశాలల్లో ప్రవేశం పొందుట కు కావాల్సిన పూర్తి సమాచారం కొరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీజీటీడబ్ల్యూగురుకులం.తెలంగాణ.జీవోవి.ఇన్ నందు గాని లేదా సమీపంలోని ఏదైనా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో గాని సంప్రదించాలని సూచించారు. కావున గిరిజన విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## వార్త చీఫ్ బ్యూరో వెంకట నర్సయ్యకి మాతృవియోగం

ఖమ్మం, జనవరి 19, ప్రభాతవార్త



వార్త జాతీయ దినపత్రిక ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల బ్యూరో చీఫ్ వెంకట నర్సయ్య మాతృమూర్తి ఇంజం దుర్గమ్మ(77) శుక్రవారం తుది శ్వాస విడిచారు. కొంత కాలం గా ఆమె అనారోగ్యంతో పట్టణంలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం ఆరోగ్య పరిస్థితి విషమించి కన్ను మూసారు. ఆమె మృతి సమాచారం తెలిసి బంగారయ్య నగర్(వికలాంగుల కాలనీ)లోని ఆమె నివాసానికి చేరుకుని వార్త యాజమాన్యం, సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. శనివారం అంత్య క్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.







## గృహ నిర్మాణాల శాఖలపై మంత్రి పొంగులేటి సమీక్ష

ఖమ్మం,జనవరి 19, ప్రభాతవార్త ః సచివాలయంలో గృహ నిర్మాణ శాఖలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన రాజీవ్ స్వగృహంలో బాగమైన గృహ నిర్మాణాలకు సంబంధించిన సమీక్ష సమావేశంలో అంశాలపై శుక్రవారం చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు, ప్రత్యేక కార్యదర్శి విజయేంద్రబోయి, ఇంజనీరింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు**

ఖమ్మం, జనవరి 19, ప్రభాతవార్త ః



గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని, అన్ని శాఖల అదికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అదనపు కలెక్టరు డి మధుసూదన్‌నాయక్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఈ నెల 26న పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై జిల్లా కలెక్టర్ సందేశం తయారుకు నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ స్టేజి ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, జాతీయతాభావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖలు నిర్వహించే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మీద స్టాల్స్ ఏర్పాటు, లబ్దిదారులకు ఆస్తుల పంపిణీకి కార్యాచరణ చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వివి అప్పారావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జ్యోతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుమ, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ నవీన్, జిల్లా ఉపాధికల్పనాధికారి కె శ్రీరామ్, మత్స్యశాఖ ఏడి ఆంజనేయస్వామి, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుమనోహర్‌రావు, జిల్లా రవాణా శాఖ అధికారి గౌస్‌పాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి అనసూయ, కార్మిక శాఖ అధికారి వెంగమాంబ, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా సహకార శాఖ అధికారి విజయకుమారి, ఎసీపీ గణేష్, ఇతర శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.




# ఘనంగా ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం

*అశ్వాపురం,జనవరి19,ప్రభాతవార్త.*

జాతీయ అణుశక్తి కార్మిక సమాఖ్య 27వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం భారజల కార్మగార కార్మికసంఘం మరియు సైంటిఫిక్ అసిస్టెంట్స్ అండ్ సూపర్‌వైజర్స్ సంఘం సంయుకతన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు గడ్డం రమేష్ పతాకావిష్కరణ చేశారు.ఇటీవల మృతిచెందిన ఉద్యోగుల గౌరవార్ధం రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్మికులనుద్దేశించి కార్మికసంఘం అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల సంఖ్య తగ్గుదల వైద్య సౌకర్యాల మెరుగుదల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయవలసిన అవసరం వుందన్నారు.ప్రధాన కార్యదర్శి పోతురాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికరంగంపై జరుగుతున్న అణచివేత చర్యలపై ఎదుర్కోవాల్సిన పోరాటాల ఆవశ్యకతను వివరించారు.ససా కోశాధికారి గుడ్ల శ్రీనివాసరావు



మాట్లాడుతూ కార్మికుల లోటుతో ఏర్పడిన పని ఒత్తిడిని మరియు కార్మికలోకానికి జరుగుతున్న అన్యాయాన్ని తిప్పికొడుతూ కార్మికసంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.జాతీయసంఘం అధ్యక్షుడు గడ్డం రమేష్ ప్రసంగిస్తూ 1970దశకం నుండి నేటివరకు అణుశక్తి విభాగాలలో కార్మికసంఘాలు మరియు జాతీయ సంఘ స్థాపన జరిగిన పోరాటాలు నాయకుల త్యాగాలు సాధించిన పరిష్కారాలు ముందున్న సవాళ్ళు వాటిని పరిష్కరించడానికి కార్మికుల సహాయ సహకారాలు మరియు వారు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జాతీయసంఘం ఉపకోశాధికారి పాధ్య కేశవరావు నాయకులు పోగుల ప్రతాపరెడ్డి ఊకె వెంకటేశ్వర్లు కెవి రావు వేణుగోపాల్ అంజన్‌రావు మోహన్‌బాబు రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యఖర్చులకు ఆర్థిక సాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :*



మణుగూరు పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన తగరంపూడి వెంకటరమణ కుమారుడు అవనిస్తేజ్ ఆనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండడంతో చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం నాసిరెడ్డి వినయకుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రస్టు నిర్వాహాకులు, శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరో షోరూం యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సుంకిరెడ్డి వీరారెడ్డి, షోరూం సిబ్బంది గుడ్ల రమేష్, మీసాల కోటేశ్వరి, సిరిమల్లె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ


*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :*



మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని అద్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్డి భవన్ నిర్మాణానికి రూపకల్పన చేయడం జరిగిందని, త్వరలోనే విధివిధానాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆలేటి అశోక్‌రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, సిరపు గణేష్‌నెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, మైత్రి వెంకటరెడ్డి, శ్యామల అశోక్‌రెడ్డి, మేరెడ్డి సురేందర్, బంకు శ్రీనివాసరెడ్డి, మౌనిక వెంకటరెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవిభజన హామీల అమలుకై టీజేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రసదస్సు

*అశ్వాపురం,జనవరి19,ప్రభాతవార్త.*



రాష్ట్ర విభజన హామీల అమలులో కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ఎండగడుతూ ఈ నెల 21న హైదరాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో టీజేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రసదస్సును జయప్రదం చేయాలని టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్రసదస్సు పోస్టర్‌ను శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్‌తో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం వలన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజేపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కృష్ణా జలాల్లో వాటా తేల్చలేదని ఉద్యోగుల విభజన జరగలేదని వాటిపై పోరాడేందుకు టీజేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రసదస్సుకు మేధావులు విద్యావంతులు నిరుద్యోగులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## పాఠశాలకు టేబుల్ కుర్చీలు వితరణ

*అశ్వాపురం,జనవరి19,ప్రభాతవార్త.*



మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు ప్రథమ ఉపాధ్యాయుడు స్వర్గీయ తిప్పారెడ్డి నారాయణరెడ్డి(1943=2023) ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం శుక్రవారం స్వర్గీయ మాస్టారి రెండోకుమారుడు శ్రీ విద్య విద్యాసంస్థల అధినేత విద్యావేత్త విజయభాస్కర్‌రెడ్డి చేతులమీదుగా 30వేల రూపాయల విలువైన టేబుల్ 26కుర్చీలను ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్‌కు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ 1962లో 120రూపాయల జీతంతో ఉపాధ్యాయ వృత్తిలో అడుగిడిన ఆయన ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి మల్లెలమడుగులో గ్రామస్తులకు నచ్చచెప్పి పూరిపాకలో ప్రారంభించిన పాఠశాలను అభివృద్ధిచేస్తూ,మండలంలో మరో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడమేకాక వేలాదిమంది యువతకు విద్యాబుధ్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత తిప్పారెడ్డికే దక్కుతుందని కొనియాడారు.ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలని,తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలని అన్నారు.అనంతరం పాఠశాల సిబ్బంది విజయభాస్కర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి గ్రామపెద్దలు జాలె రామకృష్ణారెడ్డి బండారు రవీందర్‌రెడ్డి రణబోతుల రాంరెడ్డి ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 21వ తేదీన సాకేతపురిలో శ్రీరామ శోభాయాత్ర

*సారపాక, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలోని సాకేతపురం (సారపాక)లో ఈ నెల 21వ తేదీన సాయంత్రం 4 గంటలకు శ్రీరామశోభయాత్ర నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం సాకేతపురం ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద విహెచ్‌పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు గత 15 రోజులుగా జరిగిన శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం వారి ఆధ్వర్యంలో గడపగడపకు అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఏ విధంగా జరిగిందనే అంశంపై చర్చించున్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి సురేష్‌కుమార్, ఎం.వీ.సుబ్రహ్మణం, పీ.నాగభూషణశాస్త్రి, సాయికుమార్‌శర్మ, గోవర్ధన్, రాజశేఖర్, పిచ్చయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణలో పారదర్శకత చూపించాలి

### సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న

*పినపాక, జనవరి 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో మండల పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు పారదర్శకత చూపించాలని సిపిఎం మండల కన్వినర్ నిమ్మల వెంకన్న అన్నారు. ఇ.బయ్యారం క్రాస్ రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎంతోకాలంగా స్థానిక ప్రజలు, వాహనదారులు, ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ రహదారి విస్తరణ పనులు చేపట్టిన మండల పంచాయతీ అధికారిని ఆయన అభినందించారు. రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు పారదర్శకత ప్రదర్శించాలని తెలిపారు. అనంతరం ఎంపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ముందుకు వచ్చి ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఆక్రమిత విస్తరణ పనులు నిర్వహించే క్రమంలో ఎటువంటి పక్షపాతం ఉండదని అన్నారు. కార్యదర్శులు జైపాల్ రెడ్డి, ఆశోక్, కృష్ణమూర్తి, చంద్రకుమార్, ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి ప్రణాళికపై సన్నాహాక సమావేశం

*పినపాక, జనవరి 19, ప్రభాతవార్త*

ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామసభల్లో స్థానిక సమస్యల గురించి చర్చించి గ్రామాభివృద్ధికై ప్రణాళికలను రూపొందించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలో గల వేదికలో ఎంపిపి గుమ్మడి గాంధీ అధ్యక్షతన ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామాల అభివృద్ధి ప్రణాళికల తయారీ నేపథ్యంలో సన్నాక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ప్రణాళికల్లో భాగంగా మరుగుదొడ్లు, జాతీయ ఉపాధి హామీ పథకం పనుల డిమాండ్ అంచనా, పలు శాఖల జీవన ఉపాధి పథకాలు, స్థానిక ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల జాబితా, పాఠశాల, అంగన్‌వాడీల్లో సమస్యలు పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో గల శాఖలోని సమస్యలను గ్రామసభలో పూర్తిస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు చర్చించి గ్రామాభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామసభల్లో చర్చించాల్సిన విధి విధానాలను సమావేశంలో వివరించారు. గ్రామ పంచాయతీలో నిర్వహించే గ్రామసభల షెడ్యూల్‌ను తెలియజేశారు. మండల పంచాయతీ అధికారి కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాఖ పనితీరును ప్రశంసించారు. గ్రామాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మొబైల్ హెల్త్ క్యాంపులకు గ్రామ పంచాయతీల సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన తెలిపారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మధు, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వృతి, ఎంపిఓ వీరభద్ర స్వామి, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు,ఆశాలు, అంగన్‌వాడీలు హాజరయ్యారు.

## అయోధ్య వేడుకలు విజయవంతం కావాలని శ్రీరామదీక్ష



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి19,ప్రభాతవార్త

గత 500సంవత్సరాల ఏళ్ల అనంతరం కోట్లాదిమంది హిందువుల కల ఫలించనున్న వేళ ఈ నెల 22న అయోధ్యలో అయోధ్యరాముని ప్రతిష్టాపన వేడుకలు విజయవంతం కావాలని డిహెచ్‌పి కార్యనిర్వాహక్ గొర్రె చిట్టిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం డిహెచ్‌పి ఆద్వర్యంలో శ్రీరామ ఉపవాస దీక్ష చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం శ్రీరామ ముద్రణ జెండాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షం రోజులుగా శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అభియాన్ పిలుపు మేరకు గ్రామగ్రామాన పూజిత అక్షింతలు అందజేసి ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకు ఆద్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ సంస్థ దైవం అందరికి సమానమేనంటూ నమ్ముతూ ఆద్యాత్మిక సమానత్వం అణగారిన వర్గాల్లో మానవీయ విలువల పరిరక్షణ భక్తిబావం వెల్లివిరిసేలా కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుట్ల లక్ష్మి, ఉపాధ్యక్షురాలు నెమ్మది భారతక్క, బానోత్ శంకర్‌మేస్త్రి, సిరిపురం వీరన్న, మందుల మహేందర్, గొర్రె రవి, అలువాల రాజయ్య, సాయిలమ్మ, రమ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

## నేడే నవోదయ ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్‌రూరల్,జనవరి19,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నేడు నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పబ్బరాజు రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జెడ్‌పిహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో, టిఎస్ మోడల్‌స్కూల్‌లో, మరిపెడ మండలకేంద్రంలో సెయింట్ అగస్టీన్ పాఠశాల, మోడల్ స్కూల్, గూడూరు జెడ్పిపిహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రోజు ఉదయం 11.30గంటల నుండి 1.30గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని సకాలంలో విద్యార్థులు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములును సంప్రదించాలని కోరారు.

## రజకుల దోబి ఘాట్ స్థలం కబ్జాపై తహశీల్దారుకు ఫిర్యాదు



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త19:

పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని రజక సంఘానికి దోబి ఘాట్ ఏర్పాటుకు గత సంవత్సరం జిల్లా కలెక్టర్ కేటాయించిన స్థలాన్ని పందిళ్ళవెంకన్న,పిల్లి మనెమ్మలు కబ్జా చేయటంతో పాటు అటుగా ఉన్న సీసీ రోడ్డును సైతం రాత్రికి రాత్రి జేసీబితో తొలగించారని రజక కుల సంఘ పెద్దలుశుక్రవారం తహశీల్ధారు ఫిర్యాదు చేశారు.సింగరేణి సంస్థం ఏర్పాటు చేసిన హద్దులను సైతం తొలగించారన్నారు.దీని పై ప్రశ్నించిన మా పై దౌర్జన్యంచేస్తు తప్పుడు కేసులు పెడుతున్నరని తహశీల్ధార్ రవికి తెలిపారు.దీని పై పూర్తి స్థాయి విచారణ చేసి తగు చర్యలు తీసుకోని మా సంఘానికి కేటాయించినస్థలాన్ని తిరిగి అప్పగించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు దుప్పటి కృష్ణ,మల్లయ్య, రాజు,ఎల్లయ్య,మల్లయ్య,సత్యనారయణ,గిరి,రవేష్,లక్ష్మయ్య, రాజు,భాస్కర్‌శ్రీను,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తే సహించేది లేదు

మరిపెడ,జనవరి19,ప్రభాతవార్త

వ్యాపారులు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని మరిపెడ ఎస్సై తహెర్‌బాబా వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వ్యాపారులు అక్రమ వ్యాపారాలైన నల్లబెల్లం, గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎఫ్ బియ్యం లాంటి వ్యాపారాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యాపారస్థులు చట్టానికి లోబడి తమ వ్యాపారాలను కొనసాగించుకోవాలన్నారు. చట్టాలు ఎవరికి చుట్టాలు కాదని ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సంబందిత వాహన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలన్నారు. ట్రాక్టర్ యజమానులు ట్రాక్టరన వెనుకభాగాని రెడియం స్టిక్కర్‌లు వేయించుకోవాలన్నారు. మైనర్లు వాహానాలు నడిపితే ఇచ్చిన యజమానిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై ఎండి మౌలానా తదితరులు ఉన్నారు.

## ఇల్లెందు వార్త

## మహబుబాద్ పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త19:

ఆసెంబ్లి ఎన్నికల్లో మాకు ఇచ్చిన బాధ్యత మేరకు ఎస్సీ,ఎస్టీ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులను గెలుపొందించుకున్న తాము త్వరలో జరగనున్నపార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస అభర్థుల గెలుపే లక్ష్యంగ పనిచేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్టీ సెల్ కన్వీనర్ డాక్టర్ రవి కాంగ్రెస్ పార్టీరాష్ట్ర నాయకత్వనికి హమీ ఇచ్చారు.శుక్రవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్ అధ్వర్యంలో నిర్వహించిన రిజర్వుడ్ పార్లమెంట్ స్థానాల అభ్యర్థుల గెలుపు సమీక్ష సమావేశంలో రవి పాల్గొని మాట్లాడారు.80 శాతం ఎస్సీ,ఎస్టీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లి ఎన్నికల్లో మద్దతుగానిలిచారన్నారు.ఇది తరహాలో రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపిస్తారన్నారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేయటమే లక్ష్మంగ తాము పనిచేస్తామన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా పార్టీ అగ్రనాయకులు దీపాదాస్ చౌదరి,మున్షి,ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరిలు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త19:

జిల్లాలోనే అత్యధిక మేజార్టీతో గెలుపొందిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను తెలంగాణ ఉద్యమకారులు శుక్రవారం అయన క్యాంపు కార్యాయలంలో కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగ అయనకు పూలమాల వేసి శాలువా కప్పి సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటులు చేసి కేసుల్లో ఇరుక్కోని జైలు జీవితం సైతం అనుభవించామన్నారు.పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో మాకు ఏలాంటినానాయ్యం జరగలేదని ఈ కాంగ్రెస ప్రభుత్వంలోనైన న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైఎస్ చైర్మన్ పులిగండ్లమాధవ్‌రావు, తెలంగాణ ఉద్యమకారులు అజ్మీరా బావ్‌సింగ్,ఆదూరి రవి,మేకల శ్యామ్,దేవిశెట్టి రామాదేవి,జాఫర్,జావేద్,గుమ్మడి విద్యాసాగర్,ఎస్‌కే ఖాజాతదితరులు పాల్గొన్నారు.

## ఆశాభవన్‌లో సేవాలాల్ వెంకన్న జన్మదిన వేడుకలు



మహబూబాబాద్,జనవరి19,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా సబ్‌రిజిస్టర్ కార్యాలయ సమీపంలో ఉన్న ఆశాభవన్ (అనాధాశ్రమం)లో శుక్రవారం సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న జన్మదిన వేడుకలను ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్య స్రవంతిమోహన్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్ననాయక్ మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలను అనాధాశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆశ్రమంలో ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు లేని లోటు తెలియకుండా ఉండడం కోసమే పుట్టినరోజు వేడుకలను ఆశ్రమంలో పిల్లల మద్య జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ వేడుకలు నిర్వహించిన స్రవంతిమోహన్‌నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్రవంతిమోహన్‌నాయక్ మాట్లాడుతూ వెంకన్న మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, వారు ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతున్ని, సేవాలాల్ గురూజిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు నందులాల్‌నాయక్, జాతీయ కోర్‌కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్‌నాయక్, ఆశాభవన్ నిర్వహకులు, పిల్లలు పాల్గొన్నారు.

## కాంగ్రేస్‌లో చేరిన ఎంపిటిసిలు



గార్ల, జనవరి19 ప్రభాతవార్త:

మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టి నుండి కాంగ్రేస్ పార్టిలోకి చేరారు. శుక్రవారం ప్రముఖ మండల విలేకరి కూతురు వివాహ కార్యక్రమం, టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరంకనకయ్య జడ్పిటిసి, సొసైటి చైర్మన్, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో పెద్దకిష్టాపురం ఎంపిటిసి ఆలోత్ పరేంగన్, పుల్లూరు ఎంపిటిసి బాణోత్ మంజుల కిషన్,లు బిఆర్ఎస్ పార్టికి చెందిన నాయకులు మాళోత్ సురేష్ నాయక్, కూడ సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు ఆద్వర్యంలో ఎమ్మెల్యే కోరంకనకయ్య సమక్షంలో కాంగ్రేస్ పార్టిలోకి చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రేస్ కండువాలను కప్పి పార్టిలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఆరుగ్యారంటి పథకాలలో మొదట్లోనే రెండు పథకాలను అమలు చేయడం జరిగిందని, ప్రతిగ్రామపంచాయితీలో గ్రామసభలను నిర్వహించి ప్రజాపాలనలో అభయహస్తం పథకాలకు అర్హుల నుండి ధరఖాస్తుల స్వీకరించడం జరిగిందన్నారు. దశలవారిగా ఇచ్చిన మిగితా హామీలను అమలు చేసి ఇచ్చిన మాటను కాంగ్రేస్ పార్టి నిలబెట్టుకుంటుందన్నారు. కాంగ్రేస్ ప్రజాప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టి అని బిఆర్ఎస్ పార్టిలాగా కమీషన్‌ల కోసం పనిచేసే ప్రభుత్వం కాదని



స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తే సంక్షేమ పథకాలను అర్హులందరికి అందేలా నాయకులు, అధికారులు సమగ్రంగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు భట్టు నాగరాజు, జిల్లా నాయకులు రావూరి వెంకట్రామయ్య, గుండా వెంకటరెడ్డి, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండల నాయకులు హతిరాం, బాణోత్ రవి, చాంద్‌మల్, బాపనపల్లి సుందర్, తదితరులన్నారు.

## నూతన విధానంతో అధిక దిగుబడులు



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 19, ప్రభాతవార్త*

మారుతున్న కాలంతో పాటు నూతన విధానాలను అవలంబించి రైతులు తక్కువ శ్రమతో వ్యవసాయంలోఅధిక దిగుబడులు సాధించవచ్చని ఎడిఎ అఫ్జల్ బేగం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో ఎక్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్సిట్యూట్, ఎవర్‌గ్రీన్ ఎనర్జీ ప్రవేట్ లిమిటెడ్ శాస్త్రవేత్తలు ఫిజికల్ సేవల ద్వారారైతులు వ్యవసాయంలో లాబాలను ఎలా ఆర్జించాలో వివరించారు. రైతులు మట్టినమూనాలు సేకరించటం, భూసార పరీక్షల ఆవశ్యకత, వాతావరణ సంబందిత సమాచార విస్తరణ,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించే విధానం, వ్యవసాయంలో డ్రోన్ వినియోగం తదితరఅంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ సామాగ్రి కొనుగోలుకు నాబార్డ్ ఆర్థిక సహాయం అందిస్తుందని,నూతన విధానాలను అవలంబించి రైతులు తక్కువ శ్రమతో అధిక లాభాలను ఆర్జించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు జగన్, మోహనరెడ్డి, శిరీష, ప్రసాదరావు, స్థానిక వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*పోచమ్మ మైదాన్, జనవరి 19, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోకవర్గంలోని దేశాయిపేటకు చెందిన బసవబోయిన సమ్మయ్య ఇటీవల మరణించగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన నాగేంద్ర ఎలక్ట్రికల్స్ యాజమాని అమంచ శ్యామ్ శుక్రవారం మరణించి ఎంజిఎం మార్చురి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడవద్దని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించిచారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు దర్గా పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్సీ

*పోచమ్మ మైదాన్, జనవరి 19, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు కరీమాబాద్‌లోని దర్గా పీఠాధిపతి నవీన్ బాబాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే మాషుకే రబ్బాని ఉర్సు సందల్ ఉత్సవాల గురించి ఉర్సు కరీంబాద్ దర్గా పీఠాధిపతి నవీద్ బాబా ఉబేద్ బాబాతో చర్చించి అనంతరం దర్గాలో ముస్లింలతో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

## చర్లపల్లి విద్యార్థులకు తానా ప్రశంసా పత్రాలు

### విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో త్రిమూర్తుల పాత్ర ప్రధానం

### -కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాల్

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వందే విశ్వమాతరం కార్యక్ర మంలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన అమ్మా, నాన్న, గురువు శతక పద్యార్చన పోటీలలో ప్రశంస పత్రాలు పొందిన విద్యార్థుల అభినందన కార్య క్రమంలో స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి ప్రధానో పాధ్యా యులు నూతి వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థుల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దైవ స్వరూపులు,త్రిమూర్తులైన అమ్మా నాన్న గురువులు పాత్ర నిర్వచనీయమైనదని అన్నారు. విద్యార్తులు చిన్నప్పటి నుండే తల్లిదండ్రులకు నమస్క రించడం, గురువుల పట్ల సంస్కా రము కలిగి ఉండాలన్నారు.విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి విద్యార్థులను అభి నందించారు. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 18 తేదీనా పది లక్షల మంది విద్యా ర్థులతో సామూహికంగా అమ్మా నాన్న గురువు శతక పద్యార్చన పోటీలు నిర్వ హించిన తానా అద్యక్షులు శృంగ వరపు నిరంజన్, వందే విశ్వ మాతరం చైర్మన్ తాళ్లూరి జయశేఖర్, ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమల్ల శ్రీనివాస్, గ్రూప్ సభ్యులకు ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాద్యయులు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాద్యాయులు పోలం పల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి,అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సంధ్య, విద్యా వాలంటీర్లు బాబురావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు ఎదురైన ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం




*దమ్మపేట, జనవరి 19 ప్రభాతవార్త:*

ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటామని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా దండోరా ఉద్యమం ఎన్నో ఒత్తిడిలను విమర్శలను ఎదుర్కొన్నామన్నారు. మంద కృష్ణమాదిగ గల్లి నుండి ఢిల్లీ వరకూ నిరంతరం ఉద్యమం నడపగా ఉద్యమ ఫలితం ఈనెల రాబోతుందని అన్నారు. దండోరా వేసి మాదిగ ప్రజల వర్గీకరణ ఫలితాలు అందబోతున్న సంకేతాలను చెప్పి జాతి భవిష్యత్ పోరాటానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపూరి వెంకటేశ్వరావు, కొలికపోగు వెంకటేశ్వరావు, దాట్ల అశోక్, నారపోగు అరవింద్, సీతారాములు, రఘురాం, ముసలయ్య, వీరయ్య, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యార్థులకు స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అశ్వారావుపేట బాలికల ఉన్నత పాఠశాలలో నేడు(శనివారం) నాడు విద్యార్థులకు స్కిల్ డవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అశ్వారావుపేట బాలికల పాఠశాలలో మద్యాహ్నం 2గంటలకు జరిగే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొననున్నారని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 19 ప్రభాతవార్త:*

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేడు, రేపు అనగా శనివారం, ఆదివారాలలో అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి, తహశీల్దార్ కృష్ణప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా అందుబాటులో ఉండగా ఈనెల 22వ తేదీ లోపు ఏమైనా అభ్యంతరాలు, సవరణలు, ఓటు తొలిగింపు, కొత్త ఓటు నమోదు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ది.01.01.2024 నాటికి 18 సంవత్సరాలు పైబడిన వారు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

*అన్నపురెడ్డిపల్లి, జనవరి 19, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న కుక్ పోస్టుకు తాత్కాలిక పద్దతిలో ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మ ండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణశుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ధరఖాస్తు దారులు స్థానికులై ఉండాలని, 18 సంవత్సరాల నుండి48 సంవత్సరాల మద్య వయసు కలిగిన మహిళలు అర్హులని, పదవ తరగతి ఉత్తీర్ణులై నివాస దృవీకరణపత్రం, ఆధార్ కార్డు, ఫొటోతో కూడిన బయోడేటాను గెజిటెడ్ అధికారితో దృవీకరించి ఈ నెల 24 వ తారీఖులోగా కస్తూర్బాగాంధీ విద్యాలయంలో అందజేయాలని, అర్హులైన అభ్యర్థులనుఈ నెల 27 వ తేదీన ఎంపిక చేయటం జరుగుతుందన్నారు.




## పంచాయతీ సొమ్ము దుర్వినియోగం

### సర్పంచ్,ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు

### నిధుల రికవరీకి ఆదేశాలు

### ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

*దమ్మపేట ఏజెన్సీ,జనవరి 19, ప్రభాతవార్త:*

దమ్మపేట గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ కావడంతో దమ్మపేట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా రద్దు చేసినట్లు ఎంపిడివో శుక్రవారం ఒక ప్రకటనలో పత్రికలకు తెలిపారు. 19-1-2024 జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని అన్నారు. ఉత్తర్వుల నెంబర్ పి2/972/2020, 19-1-2024 ద్వారా 2019-2020 మరియు 2021 సంవత్సరంలో దమ్మపేట గ్రామ పంచాయతీ నందు నిధుల దుర్వినియోగానికి సంబంధించి దమ్మపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం చేసిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు విచారణ నిర్వహించారు. ఈ విచారణలో రూ. 5 లక్షల 49 వేల 750 నిధులు దుర్వినియోగం అయినట్లు నిర్ధారణ జరిగింది. అట్టి దుర్వినియోగం సొమ్మును రూ. 5 లక్షల 49 వేల 750 లను దమ్మపేట సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌ల వద్ద నుండి భూమి శిస్తు బకాయి ( రెవెన్యూ రికవరీ చట్టం)రికవరి చేయనున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయముల దృష్ట్యా జి.ఓ.ఎంఎస్. నెం.30 పంచాయతీ రాజ్ మరియు గ్రామ అభివృద్ధిశాఖ 1995 రూల్ నెంబర్ 42 (1) ప్రకారం సర్పంచ్ ఉప సర్పంచ్ చె క్కును పవర్‌ను నిలిపివేశారు. ఇది తక్షణమే అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం ఎంపిడివో తెలిపారు.

## మధ్యాహ్న భోజన ఫెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 19, ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజన కార్మికులకు మండల వ్యాప్తంగా రూ. 30 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు మండల స్థాయి విస్తృత సమావేశం సిఐటియు నాయకురాలు సునిత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ మాట్లాడుతూ బీజేపి కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తుందని, మతోన్మాథ విధానాలను అవలంభిస్తుందని ద్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నభోజన వర్కర్ల బిల్లులను తక్షణమే విడుదల చేయని పక్షంలో దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16న సమ్మెదిగుతున్నట్లు అర్జున్ తెలిపారు. అలాగే ప్రమాద వశాత్తు మరణించిన, గాయపడిన వర్కర్లకు ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందడం లేదని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ జనవరి 23న ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 5న దర్నా చేపట్ట నున్నట్లు తెలిపారు. నాయకులు రామకృష్ణ,రాంప్రసాద్,జ్యోతి, ఈశ్వరమ్మ, ధనలక్ష్మి, శ్రీలత, రజని, సుజాత, సుగుణ, అరుణ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త:*

నేడు అనగా శనివారం మండల పరిధిలోని నారంవారిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఎడిఇ బి వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నారంవారిగూడెం 33/11కెవి మరమ్మత్తులు కారణంగా ఆ సబ్ స్టేషన్‌ప రిధిలోని గ్రామాలకు ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకూ విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# రామ మందిర పై మోడీ రాజకీయం



***కారేపల్లి, జనవరి 19, ప్రభాతవార్త :***

రానున్న ఎన్నికలలో రాజకీయ లబ్ది పొందడం కోసమే రామ మందిరలో బాలరాముడు ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోడీ వినియోగించుకుంటున్నారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ శుక్రవారం పేర్కొన్నారు. స్థానిక సింగరేణి మండలం మాదార గ్రామంలో ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ... రామ మందిరంలో బలరాముడు ప్రతిష్టకు కేంద్ర ప్రభుత్వం మితిమీరిన జోక్యం, ప్రజల విశ్వాసాలను, మతపరమైన భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మతం అయినా వ్యక్తిగతమని, దానిని రాజకీయ ప్రయోజనాల కోసం ఓ సాధనంగా వాడుకోవాలని దుర్బుద్ధితో పాలకులు వ్యవహిరస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో అనేక మత విద్వేష రాజకీయాలను పెంచి పోషిస్తున్నారని ఆయన అన్నారు. దేశ అభివృద్ధి, ఉద్యోగ కల్పన సంక్షేమం మరచి ఆహార అలవాట్లు, మతం, మందిరం చుట్టూ మీడియా సహకారంతో దేశ ప్రజలని తిప్పటం ఏమిటని...? ఆయన అన్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో కాకుండా అది బీజేపీ ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలా మార్చి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. పూర్తి కాని మందిరాన్ని హడావుడిగా రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజల మనోభావాలను అవమానపరచడమే అని ఆయన ఖండించారు. దేశంలో రాజకీయ నాయకులు రాజ్యాంగ విలువలైన లౌకిక వాదాన్ని, లౌకిక ప్రవర్తనను విస్మరించి అన్ని స్థాయిలలో ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదని ఆయన సూచించారు. దేశంలో ఏటా 17లక్షల మంది ఆకలితో మరణిస్తున్నారని, లక్షలాది ఉపాధ్యాయ పోస్టులు విద్యాలయాల్లో ఖాళీగా ఉన్నాయని, వివిద నివేదికలలో దేశం తన స్థానాన్ని కోల్పోతున్న పరిస్థితులలో దేశాన్ని అభివృద్ధి పథం వైపు కాకుండా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పె ట్రైంలో బిజీగా ఉన్నమోడీ తన వైఫల్యాన్ని తప్పించుకునేందుకే మత కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అయోధ్య ట్రస్ట్ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎవ్వరికీ అబ్యంతరం లేదని, దానిని రాజకీయ కార్యక్రమంలా మార్చటంలోనే అభ్యంతరాలు ఉన్నాయని, వారు అన్నారు. హిందువులు ఎవ్వరు అంద భక్తులు కాదని, వారు దేశ భక్తులని బీజేపి వేస్తున్న పన్నాగంలో ఎవ్వరు చిక్కుకోరని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీకి తగిన బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన ప్రకటించారు. గడచిన 10సంవత్సరాలలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాలతో పోలీసులు అనేకమంది ఆమాయకులపై అక్రమంగా కేసులు మోపిన రౌడీషీట్లు తెరిచారని, వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం లేకుండా రాజకీయ ఒత్తిడికి గురి కాకుండా పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎన్వీ రాకేష్, మండల నాయకులు గుగులోత్ తేజ, వెంకటేశ్వర్లు, భాస్కర్, సత్తిరెడ్డి, వీరన్న, నాగన్న, అనసూయ, సరోజిని, పాపారావు, బాలు, రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్‌పైన కేసు బుక్ చేసి బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి

**- క్వాలిటీ కంట్రోల్ అధికారులు స్పందించాలి-గాయపడిన కూలీలకు పది లక్షల నష్టపరిహారం చెల్లించాలి**

## సిఐటియు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీల డిమాండ్

***వైరా,జనవరి19,ప్రభాతవార్త:***



వైరా నుండి మధిర వెళ్లే రహదారిలో సూర్యాపేట-దేవరపల్లి హైవే నిర్మాణంలో జరుగుతున్న అండర్ పాస్ బ్రిడ్జి స్లాబు వేస్తున్న సమయంలో గురువారం సాయంత్రం కూలిపోవడం జరిగింది. బ్రిడ్జి స్లాబ్ పనిచేస్తున్న బీహార్ నుంచి వచ్చిన వలస కూలీలు నలుగురు తీవ్ర గాయాలపాలు అయ్యారు. బ్రిడ్జి కూలిన ప్రదేశాన్ని శుక్రవారం సిఐటియు జిల్లా నాయకత్వం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకత్వం సందర్శించి బ్రిడ్జి కూలిన ప్రదేశాలను పరిశీలించి వర్కర్స్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు తుమ్మా విష్ణు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి అక్కడ కనిపించిందని, పూర్తి నాణ్యత లోపంతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు పట్టించుకున్నట్లు కనిపించడం లేదని, అలాగే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కూడా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నట్టుగా లేదని, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నాసరికం మెటీరియల్‌తో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుపుతున్నాడని, అందువలన స్లాబ్ లోడ్ పడగానే పిల్లర్స్ విరిగిపోయి స్లాబ్ కూలిపోవడం జరిగిందని, దీనిని సిఐటియు జిల్లా కమిటీ, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కాంట్రాక్టర్ పైన వెంటనే చర్యలు తీసుకొని కాంట్రాక్టర్ పైన కేసు బుక్ చేసి కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. గాయపడిన వర్కర్స్ ను గవర్నమెంట్ హాస్పిటల్‌లో చూపించి తీసుకెళ్లి షెడ్లలో వేశారని, వారికి మెరుగైన వైద్యం కూడా చేయాల్సిన అవసరం ఉందని, గాయాలపాలు అయిన వర్కర్స్ అందరికి మనిషికి పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రెండు నెలల వేతనాలు ఇవ్వకుండా వసల కారినమకులతో వెట్టిచాకిరి చేపిస్తున్న కాంట్రాక్టర్‌పైన చర్య తీసుకోవాలని, వారి వేతనాలు వెంటనే ఇచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోకపోతే సిఐటియు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పోరాడుతుందని తెలియజేశారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి హైవే నిర్మాణంలో ఇప్పుడు బ్రిడ్జి కూలిపోవడం వలన నిర్మాణంలో డొల్లతనం బయటపడిందని, ఇలాగే అనేక బ్రిడ్జిల నిర్మాణం జరుగుతుందని, వాటన్నింటిని కూడా వెంటనే క్వాలిటీ కంట్రోల్ అధికారులు పర్యవేక్షణ చేసి నిర్మాణ పనులని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జమాల్‌సాహెబ్, మేడికొండ నాగేశ్వరరావు, అబ్బాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.






## ఆటో డ్రైవర్లు శ్రమదానం



***కారేపలి, జనవరి 19, ప్రభాతవార్త :***

కారేపల్లి క్రాస్ రోడ్డులో శుక్రవారం పలువురు ఆటో యూనియన్ డ్రైవర్లు శ్రమదానానికి శ్రీకారం చుట్టారు. చెత్తతో నిండి ఉన్న క్రాస్ రోడ్డులోని ప్రధాన రహదారి ప్రక్కన పెరిగి ఉన్న పిచ్చి చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా క్రాస్ రోడ్డులోవివిధ రకాల వ్యాపారాలు నిర్వహించే వ్యాపారులు రోడ్డు వెంట చెత్త పడేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు బొమ్మల కృష్ణమూర్తి, వై శ్రీను, ఎస్కె ఖాదర్, ఆర్ ప్రసాద్, బి కుమార్, బావ్‌సింగ్, సిహెచ్ వీరయ్య, జి శ్యామ్, బి బాలు, సిహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు చెకుముకి టాలెంట్ పరీక్ష

***కారేపల్లి,జనవరి 19, ప్రభాతవార్త :***



సింగరేణి మండలంలోని విద్యార్థులలో ఉన్న ప్రతిభను మెరుగుపరచేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ బాలిన వెంకట్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో 8,9,10వ తరగతి చదివే విద్యార్థులకు ఈ నెల 22వ తేదీన తెలుగు, ఆంగ్లమాధ్మమాల వారీగా చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష అనంతరం మాధ్యమాల వారీగా మొదటి స్థానంలో నిలిచిన వారందరినీ ఎంపిక చేసి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఈ నెల 27వ తేదీన మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడంతో పాటు జిల్లా,రాష్ట్ర స్థాయిలో పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.

## నేడు విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు

***కారేపల్లి,జనవరి 19, ప్రభాతవార్త :***

కారేపల్లి సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏఈ విజయకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 9గంటల నుండి 11 గంటల వరకు గృహ, వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## 29న విద్యాశాఖ ఎన్నికలు: ఎంఈవో మోదుగు సాంసంగ్

***కొణిజర్ల,జనవరి19,ప్రభాతవార్త:***

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కమిటీ ఎన్నికలు(ఎస్ఎంసి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) నిర్వహణకు ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్‌లు విడుదల చేసిందని కొణిజర్ల మండల విద్యాశాఖ అధికారి మోదుగు శ్యాంసంగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ ఎన్నికలు ఈ నెల29న నిర్వహించడం జరుగుతుందని, అందుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు చేతులెత్తే విధానంలో ఎన్నికలు జరుగుతాయని తెలిపి ఈ ఎన్నికలకు 20వ తేదీన విద్యార్థుల తల్లిదండ్రుల జాబితా విడుదల అనంతరం 22వ తేదీ తుది జాబితా అనంతరం 29వ తేదిన సభ్యుల ఎన్నిక అనంతరం నూతన విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి ఎనినకలు అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలిపారు.




# కల్తీ అవుతున్న మంచినీరు-వ్యాధుల పాలవుతున్న ప్రజలు..

## పట్టించుకోని కార్యదర్శులు, పాలకవర్గం..





కల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, చెన్నూరు తదితర గ్రామాలలో గత మూడు నెలలుగా పైన్‌లైన్ లీకేజీతో మంచినీరు పైప్‌లైన్ లీకేజీల వలన నీళ్ళు కల్తీ అయి కలుషితం వలన ప్రజలు దురదలతో ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో పైప్‌లైన్ ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు కల్తీ కావడంతో దురదలు, జలుబు, దగ్గులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలువైన మంచినీరు డ్రైనేజీలలోకి వృధాగా వెళ్ళడంతో సంబంధిత గ్రామపంచాయితీ కార్యదర్శులు, పాలకవర్గంకు తెలిపినా కూడా పట్టించుకోకుండా మంచినీటిని మట్టిపాలు చేస్తున్నారు. కల్లూరులోని కెనరా బ్యాంక్ ఎదురుగా చెన్నూరులోని బడి బజారులో ఇలా మంచినీరు వృధాగా పోతున్నాయి. మరమ్మత్తులు చేయకపోవడం వలన ఇళ్ళ ముందు ఆ నీళ్ళు నిల్వ ఉండి బురదగా మారుతున్నాయి. మూడు నెలల నుంచి ఇదే విధంగా వృధాగా నీళ్ళు పోవడం వలన మంచినీరు కల్తీ కావడం వలన ప్రజలు పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. కెనరా బ్యాంక్ ఎదురుగా లీక్ అవుతున్నా మంచినీటి వలన బురద కాకుండా ఓ దయ గల వ్యక్తి ప్లాస్టిక్ పైప్‌తో నీటిని మళ్ళించారు. అయినా కూడా నీరు వృధాగా పోతున్నవి. సత్వరమే మరమ్మత్తులు చేసి, మంచినీరు కల్తీ కాకుండా చూడాలని, మంచినీటిని సరఫరా చేయాలని ప్రజలు కార్యదర్శులను కోరుతున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా రిజిస్ట్రార్

*-ఉమ్మడి జిల్లా నుండి ప్రభుత్వానికి రూ. 212 కోట్లు ఆధాయం -ప్రభాత వార్తతో జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్*





సత్తుపల్లి, జనవరి 19,ప్రభాతవార్త:

సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ కారాలయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ చిట్టిమల్ల అశోక్ కుమార్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలో ఉపయోగిస్తున్న వివిధ రకాల రికార్డులను సబ్ రిజిస్ట్రార్ వి. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో జిల్లా రిజిస్ట్రార్ అశోక్ ఆడిట్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జనవరి 23 నుండి డిసెంబర్ వరకు సంవత్సరానికి ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్లపై రూ. 212 కోట్లు ఆధాయం వచ్చినట్లు డిఆర్ఓ అశోక్ కుమార్ చెప్పారు. ఉమ్మడి ఖమ్మ ం జిల్లా వ్యాప్తంగా ఉన్న 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుండి ఏడాది పాటు 45 వేల కు పైగా జరిగిన రిజిస్ట్రేషన్ల లావాదేవీల వల్ల ప్రభుత్వానికి పై ఆధాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. గతంలో జిల్లాలో రిజిస్ట్రేషన్లు, స్టాంప్‌లు విక్రయాల లావాదేవీల వల్ల ప్రభుత్వానికి ఆధాయం అధికంగా ఉండేది. ప్రస్తుతం వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ల బాధ్యత రెవెన్యూశాఖకు అప్పగించడం వల్ల కేవలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వ్యవసాయేతర భూములు మాత్రమే రిజిస్ట్రేషన్లు చేయడం మూలంగా ప్రభుత్వానికి ఆధాయం తక్కువ వస్తున్నట్లు తెలిపారు. అలాగే పాత అనథరైజ్డ్ లే ఔట్స్ ఆగిన రిజిస్ట్రేషన్లు ఫెనాల్టీతో అవకాశం ఇస్తే మూడు సమస్యలు పరిష్కారం కానున్నాయి. వీటి ద్వారా ప్రభుత్వానికి ఆధాయం సమకూరడమే కాకుండా రియల్టర్స్‌కు అవకాశంతో పాటు ఉద్యోగుల మీద ఒత్తిడి తగ్గడమే కాకుండా అవినీతి అక్రమాలకు అడ్డుకట్టవేడయం జరుగుతుందని రైతులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు :**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా ప్రభుత్వానికి ఏటా కోట్లాది రూపాయలు సమకూరుతున్న దృష్ట్యా ఏళ్ల తరబడి సొంత భవనాలు లేక అద్దె ఇండ్లలో కాలం వెల్లదీస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ప్రభుత్వం కొత్త భవనాలు నిర్మాణాలు చేయడానికి సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను కేవలం మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం మూడు ప్రాంతాల్లో మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగతా 8 ప్రాంతాల్లో సొంత భవనాలు లేక పరాయి పంచన కాలం వెల్లదీస్తున్నాయి. ప్రభుత్వానికి ఆధాయం సమకూర్చి పెడుతున్నా ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు కొత్త భవనాల నిర్మాణాలకు రాష్ట్ర రెవెన్యూ , సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్ వెంట స్థానిక సబ్ రిజిస్ట్రార్ వి. ప్రభాకర్‌రావు మరియు జిల్లా కార్యాలయ సిబ్బంది పి. రామకృష్ణ, రామ్ కుమార్, విజయ్, ఉపేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించి బీసీ హాస్టల్ వార్డెన్‌లు



సత్తుపల్లి, జనవరి 19,ప్రభాతవార్త:

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన డా. మట్టా రాఘమయి దయానంద్‌ను కల్లూరు డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్ వార్డెన్‌లు శుక్రవారం మర్యాధ పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి సన్మానించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్లూరు ఏసిపిడిఓ డి. నర్సయ్య ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వార్డెన్‌లు కె. వెంకటేశ్వర్లు, (బాలుర కళాశాల హాస్టల్ సత్తుపల్లి) బి. హేమలత ( కళాశాల గర్ల్స్ హాస్టల్ సత్తుపల్లి) ఎం.వెంకటేశ్వర్లు ( బీసి హాస్టల్ సత్తుపల్లి), పి. రవీంద్ర (కిష్టారం), ఎం. విష్ణువర్ధన్ (బిసి హాస్టల్ అడసర్లపాడు), పి. కిరణ్ (బిసి బాలుర హాస్టల్ వి. వెంకటాపురం),ఎస్‌కె సైదులు (బిసి హాస్టల్ చిన్న కోర కొండ) వార్డెన్‌లు కలిసి ఎమ్మెల్యే రాఘమయి దయానంద్‌ను సన్మానించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, జనవరి 19,ప్రభాతవార్త:

మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన మందా స్వాతి గత రెండు రోజుల క్రితం ఓ బిడ్డకు జన్మనిచ్చి మృత్యువాతపడింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు మందా స్వాతి జన్మనిచ్చిన శిశువును వీడి తనువు చాలించడం పట్ల డా. రాఘమయి పసికందును చూసి చలించిపోయారు. మృతికిగల కారణం కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు ఆమె వెంట సర్పంచ్ జక్కుల ప్రభాకర్, జిల్లా బీసి సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సుబ్బారెడ్డి, దామోదర్‌రెడ్డి, ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



తల్లాడ, జనవరి 19, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ నాయక్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని మల్సూరు తండా గ్రామంలో మండల అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయమై గత ప్రభుత్వంపై ఎన్నో ఉద్యమాలు చేసామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కృష్ణ, భూక్య రవి నాయక్, నందా నాయక్, రామకృష్ణ నాయక్, భాషా నాయక్, సోటి బాయి, బద్రిబాయి, లక్ష్మీబాయి, వాలీబాయి, సక్రియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు రోడ్డు భద్రతపై అవగాహన



కల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త

కల్లూరు గ్రామ పంచాయితీ పరిధిలోని చిరు వ్యాపారులతో శుక్రవారం ఎంపిడిఓ రవికుమార్ ఆధ్వర్యంలో, ఎస్సై రఘు సమక్షంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కల్లూరు మెయిన్ సెంటర్లో, ఇరు ప్రక్కల, మధిర రోడ్డు, పుల్లయ్య బంజర్ రోడ్డు దగ్గర వ్యాపారాలు నిర్వహించే చిరు వ్యాపారస్తులకు ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా పలు సూచనలు చేశారు. డ్రైనేజీ నుండి లోపలకు, ద్విచక్ర వాహనాలు తిరిగేలా షాప్‌లు నిర్వయించుకోవాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కినేని రఘు, సామేలు, ఈఓ కృష్ణారావు, భాగం ప్రభాకర్, మాజీ ఎంపిటిసి దామాల రాజు, రాజ్యలక్ష్మి ఫ్రూట్స్ రాము, మాసన హోటల్ శ్రీను, స్వీట్ కొట్టు సత్యనారాయణ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ, జనవరి 19, ప్రభాతవార్త

తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 3.00ల వరకు తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎఈఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గార్ల, జనవరి19 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సంఘం నాయకులతో కలిసి ఆయన చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారంలో ముందుండి కృషి చేస్తు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యరంగంపై చేస్తున్న కృషికి సహకరిస్తు ప్రభుత్వ విద్య బలోపేతానికి తమవంతు కృషి చేయాలన్నారు.

# టూరిజం గెస్టుహౌజ్ నిర్మాణ పనుల జాప్యం పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

-నిర్మాణ పనులు జాప్యం చేస్తే కాంట్రాక్టర్, ఏఇల పై చర్యలు-కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెడతా కలక్టర్ హెచ్చరిక
-ఫిబ్రవరి 5వ తేదీ కల్లా భక్తరామదాసు ఆడిటోరియంను పూర్తి చేయాలి -నిర్మాణ పనులు వేగవంతం చేయండి
-హాస్పిటల్‌లో డాక్టర్‌లు అందుబాటులో ఉండాలి-నేలకొండపల్లిలో కలక్టర్ వి.పి.గౌతమ్ విస్తృత పర్యటన, తనిఖీలు

*నేలకొండపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:* బౌద్దస్థూపం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న టూరిజం గెస్టుహౌజ్ నిర్మాణ పనులలో జరుగుతున్న జాప్యం పట్ల సంభందిత కాంట్రాక్టర్, ఏఇ లపై జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. నిర్మాణ పనులు జాప్యం జరుగుతుంటే ఏం చేస్తున్నావంటూ ఏఇని ఆయన తీవ్రంగా మందలించారు. నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన చెప్పారు. ఒక దశలో కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెడతానని ఆయన తీవ్రంగా





హెచ్చరించారు. శుక్రవారం నేలకొండపల్లి గ్రామం నందు జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ విస్తృతంగా పర్యటించి, పరిశీలించారు. గ్రామంలోని వివిద ప్రదేశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన తనిఖీ చేసారు. తొలుత బౌద్దస్థూపం ప్రాంగణం నందు రూ.కోటి వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న టూరిజం గెస్టుహౌజ్ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ అసహనం వ్యక్తం చేసారు. రెండు రోజులలో పనులకు సంభందించి సామాగ్రి రావాలని, కూలీలతో పనుల పురోగతి పై ఫోటోలను తనకు పోస్ట్ చేయాలన్నారు. కూలీల సంఖ్య పెంచాలని, పనులు యుద్దప్రాతిపదికన చేపట్టాలని ఆయన చెప్పారు. రోజువారి కార్యాచరణ ప్రణాళిక పనుల పూర్తికి షెడ్యూల్ సమర్పించాలన్నారు. రెండు నెలల్లోగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్దం చేయాలని ఆయన ఆధేశించారు. నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని ఆయన కాంట్రాక్టర్‌ను, ఏఇలను హెచ్చరించారు. ఆతర్వాత, నేలకొండపల్లి లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నూతనంగా ప్రారంభించిన పోస్టుమార్టం గదిని జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ పరిశీలించారు. ఈరోజుననే హాస్పిటల్ లోని నూతన పోస్టుమార్టం గదిలో తొలి శవపరీక్షలను జరిపినట్లు వైద్యులు జిల్లా కలక్టర్‌కు తెలిపారు. హాస్పిటల్‌ను అంతా ఆయన కలియ తిరిగి చూసారు. హాస్పిటల్ వైద్యులతో ఆయన మాట్లాడారు. ప్రతిరోజు హాస్పిటల్‌లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు డాక్టర్‌లు అందరూ రోగులకు అందుబాటులో ఉండాలని కలక్టర్ వి.పి.గౌతమ్ వెల్లడించారు. రాత్రి వేళ్ళల్లో హాస్పిటల్‌కు వచ్చే రోగులకు వైద్యం అందించేందుకు ఒక డాక్టర్‌ను కేటాయించాలని ఆయన చెప్పారు. హాస్పిటల్‌కు అవసరమైన 9మంది డాక్టర్‌లను, నర్సులను కేటాయించి పంపినట్లు ఆయన చెప్పారు. గర్బిణీల కాన్పులను ఇక్కడి హాస్పిటల్ లోనే జరపాలని, గతంలో మాదిరిగా ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు పంపవద్దని ఆయన చెప్పారు. రోగులకు అవసరమైన ఆపరేషన్‌లను ఇప్పటి నుంచి హాస్పిటల్‌లోనే జరిగే విధంగా చూడాలని ఆయన చెప్పారు. ఆతర్వాత, నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కళాశాల విద్యార్దులతో జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడారు. ఎంసెట్ పరీక్ష మోడల్ పేపర్ చూసారా అని ఆయన విద్యార్దులను ప్రశ్నించగా లేదని విద్యార్దులు చెప్పారు. దీంతో కళాశాల స్టాఫ్‌రూమ్‌లో అధ్యాపకులకు జిల్లా కలక్టర్ క్లాస్ తీసుకున్నారు. విద్యార్దులతో ఎంసెట్ రాపిస్తారా లేదా అని ఆయన అధ్యాపకులను ప్రశ్నించారు. కళాశాల విద్యార్దులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు. అనంతరం, భక్తరామదాసు ధ్యాన మందిరంను జిల్లా కలక్టర్ వి.పి గౌతమ్ సందర్శించారు. దాదాపు రూ.3కోట్లతో వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను సంభందిత ఆర్అండ్‌బి అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. డోర్స్, కిటికీలు, ఫ్లోరింగ్ పనులు ప్రగతిలో ఉన్నట్లు ఆర్అండ్‌బి అధికారులు తెలిపారు. వచ్చే ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఇక్కడ మూడు రోజుల పాటు భక్తరామదాసు జయంతి ఉత్సవాలు జరుగుతున్నందున వచ్చే ఫిబ్రవరి 5వ తేదీ నాటికల్లా భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన ఆర్అండ్‌బి



అధికారులను ఆధేశించారు. అలాగే, బౌద్దస్థూపం వద్ద పర్యాటకులకు తగిన సౌకర్యాలు కల్పించాలని యువజన కాంగ్రేస్ నాయకుడు కొమ్మూరి నరేష్, గౌతమబుద్దుడి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని నేలకొండపల్లి బుద్ద సంఘం ప్రతినిధులు జిల్లా కలక్టర్‌కు వినతిపత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్‌ప్రసాదు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, ఎంపివో శివ, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ ఓంప్రకాష్, డిసిహెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వరరావు, స్దానిక

సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, టూరిజం ఏఇ మహ్మద్ నాజీష్, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, నాచేపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, భక్తరామదాసు విధ్వత్ కళాపీటం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల వాసుదేవరావు, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీ ప్రసాదు, పురాణం దివాకర్‌శర్మ, భక్తరామదాసు మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, వివిద ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంఘటితంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకుంటాం...

**హక్కుల పరిరక్షణకు ఉద్యమిస్తాం...**
**ఐక్యతతో ముందుకు సాగి**
**దళితులకు రావాల్సిన వాటాను**
**సాధించి తీరుతాం...**
**దళితుల ఐక్యవేదిక సమావేశం**
**ఏకగ్రీవ తీర్మానం**

*కామేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:* కామేపల్లి మండల దళిత కార్యాచరణ కమిటీ సమావేశం మండల కేంద్రమైన కామేపల్లిలోని జిల్లా ఎస్సీ సెల్ నాయకులు,మాజీ ఎంపీటీసీ దొ డ్డిగర్ల సుందరం నివాస గృహంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా నాయకులు చిప్పలపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మండల స్దాయిలో దళితుల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బోధించు సమీకరించు పోరాడు అనే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నినాదంతో దళిత ఐక్యవేదిక రాజ్యాధికారం దిశగా బేధాభిప్రాయం లేకుండా



సంఘటితంగా ముందుకు వెళ్ళుటకు ఎస్సీ మాల, మాదిగ దళితుల ఐక్యతతో సమాజంలో రాజకీయంగా లీడర్లుగా ఎదుగుట కొరకు అన్ని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి దళితుల సమస్యలపై పోరాటాలు, ప్రభుత్వం నుండి దళితులకు రావాల్సిన వాటా కొరకు సంఘటితంగా పోరాటం చెద్దామని రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కులను పొందుటకు రాజకీయ పార్టీలకు అతీతంగా చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని సమస్యలపై పోరాటం చెద్దామని ఏకగ్రీవంగా తీర్మానించనైనది. ఈ సమావేశంలో దొడ్డిగర్ల సుందరం, చిప్పలపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాలే నాగేశ్వరరావు, ఆదూరి ప్రసాద్, మానుకొండ ఆనందరావు, దారా సుందర్‌రావు, కేసగాని ప్రసాదు, శ్రీలపాక శేషయ్య, కన్నమాల వెంకటేశ్వర్లు, కాళంగి చలమయ్య, ఏనూటి గోపి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ఇంటింటికి అయోధ్య అక్షింతలు, హారతులు



*నేలకొండపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:* అయోధ్యలో భవ్య మందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రామభక్తులు ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేసేందుకు తీసుకు వెళ్ళగా ప్రతి ఇంటి వద్ద అయోధ్య అక్షింతలకు భక్తులు హారతులు ఇచ్చారు. జై శ్రీరామ్, జైజై శ్రీరామ్ అంటూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ దోస పాటి కల్పన, రామభక్తులు వంగవీటి సావిత్రి, కొత్త రాణి, కనమర్లపూడి సంధ్యారాణి, షరాబు పవన్, సంధ్యారాణి, కిరణ్ పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాల్వ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి....



*కామేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:* తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు కాల్వల కింద భూములు కోల్పోయిన రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. తక్షణమే రైతుల భూములను రైతులకు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ సమావేశంలో డిమాండ్ చేశారు. 2018నుండి ఆ భూములను ప్రభుత్వం అవార్డు చేసుకొని ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వకపోగా రైతుబంధు రాక బ్యాంకుల్లో అప్పులు కూడా ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు కాల్వను తీస్తామని కామేపల్లి మండలంలో సర్వే నిర్వహించి 516 ఎకరాల భూములకు ఇప్పటివరకు రైతుబంధు కూడా ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పుడున్న భూమి వ్యాల్యూషన్ ప్రకారంగా రూ.25లక్షలు ఎకరానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల వారి భూములు వారికి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతుల భూములను పట్టాలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతులు ఆంగోత్ బాలాజీ, కొమ్మినేని భద్రయ్య, శంకర్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక శిబిరాలు

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:* ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో నూతనంగా పేరు నమోదు చేసుకొనుటకు,ఓటర్ జాబితాలో సవరణలు చేసుకొనుటకు మండల పరిధిలో ఈ నెల 20,21 తేదిలోప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లుగా తహసీల్దార్ కనకయ్య తెలిపారు. 18 సంవత్సరాలు వయస్సు నిండేందుకు జనవరి01.2024 తేదిని అర్హత తేదిగా నిర్ధారించటం జరిగింది అన్నారు.,ఈ నెల 20,21 తేదిలలో మండలం కేంద్రంతో పాటుగా ఆయా గ్రామాల్లో బూత్ స్దాయి అదికారులతో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. బూతు స్దాయి అదికారుల వద్ద దరఖాస్తూ ఫాం,6,7,8 అందుబాటులో ఉంటాయని,18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు తమ వివరాలను ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని,అలాగే ఓటర్ జాబితాలో పేరు,చిరునామా,అడ్రస్,శాసన సభ నియోజక వర్గం లోని పోలింగ్ కేంద్రం నుండి మరోక పోలింగ్ కేంద్రానికి మార్చుకొనుటకు దరఖాస్తూ చేసుకోవచ్చని తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి

**- సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**





**కొత్తగూడెం క్రైం, జనవరి 19 - ప్రభాతవార్త:**
అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాపనయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి, పీడీఎస్ బియ్యం, అక్రమ రవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్‌ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటు పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకొని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుంచి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ కృష్ణయ్య, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# 23వ తేదీన జరిగే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం,ప్రభాతవార్త :**



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈ నెల 23వ తారీఖు వరకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఇక్షనా హోమ్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఏఎన్ఎం/జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ ఉద్యోగాలకు, ఓపీడీఎస్ఎస్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీలో, సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలకు, ఓపీడీఎస్ఎస్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీలో, సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే గిరిజన నిరుద్యోగ యువతకు వివిధ శిక్షణ సంస్థల ద్వారా వెబ్‌మొబైల్ అప్లికేషన్స్, బ్యూటిషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, సీసీటీవీ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్ శిక్షణలను నెల రోజుల నుండి రెండు నెలల ఉచిత భోజన వసతితో పాటు శిక్షణ ఇప్పించి, ఉద్యోగ/స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఓపీడీ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీ నందు సెక్యూరిటీ గార్డులు, 15 పోస్టులు కలవని, అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని, ఎత్తు 5.6 ఉండి 10వ తరగతి, ఆపైన ఏదైనా కోర్సు చదివి ఉండాలని, నెలకు రూ.12,400ల వేతనం ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కలదని, అభ్యర్థులు పాల్వంచలో పనిచేయాల్సి ఉంటుందని, ఈ క్షనా హోమ్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ నందు, కేర్ టేకర్స్‌గా 50 పోస్టులు కలవని, వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని, 10వ తరగతి పాస్ అయినా లేదా ఫెయిల్ ఏబుల్ టు హ్యాండిల్ పేషెంట్, ఎబుల్ టూర్ లెర్న్, అభ్యర్థి బరువు 40 కేజీలు ఉండాలని, నెలకు వేతనం రూ.13వేల నుండి రూ.20వేల వరకు ఉంటుందని, అలాగే ఇదే కంపెనీలో నర్స్ పోస్టులు 20 కలవని, వయస్సు 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు ఉండాలని, అభ్యర్థులు ఏఎన్ఎం/జీఎన్ఎం కోర్సుతో పాటు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ/వార్డులలో పనిచేసిన అనుభవం ఉండాలని, నెలసరి వేతనం రూ.18వేల నుండి రూ.35వేల వరకు ఉంటుందని, అభ్యర్థులు హైద్రాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. అలాగే వెబ్‌మొబైల్ అప్లికేషన్ పోస్టు కొరకు ఆడవారికి మాత్రమే ఇంటర్ లేదా ఆపై చదువు ఉండాలని, అబ్యర్థులు వయస్సు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు ఉండాలని, వీరు వైటీసీ భద్రాచలంలో పనిచేయాలని, బ్యూటిషియన్ పోస్టు కొరకు ఆడవారు మాత్రమేనని, వీరి వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలని, 10వ తరగతి లేదా ఆపై చదువు ఉండి ఐటీసీ ప్రథమ్ భద్రాచలంలో పనిచేయాలని, అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ పోస్టు కొరకు అభ్యర్థులు వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు ఉండాలని, ఆడవారు, మగవారు అప్లై చేసుకోవచ్చునని, 10వ తరగతి చదివి ఉండాలని, వీరు ఐటీసీ ప్రథమం బూర్గంపహాడ్‌లో పనిచేయాలని, సీసీటీవీ టెక్నిషియన్ పోస్టుల కొరకు మగవారు అప్లై చేసుకోవచ్చునని, వయస్సు 18 నుండి 35 సంవత్సరాలు ఉండాలని, 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన వారు అప్లై చేసుకోవచ్చునని, వీరు ఆర్ఎస్ఈటీఐ ఖమ్మం నందు పనిచేయాలని ఆయన అన్నారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు, ఆధార్‌కార్డ్, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికేట్లతో ఈ నెల 23న ఉదయం 9 గంటలకు భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని, ఇతర వివరాలకు 8143840906,6302608905 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని ఆయన అన్నారు.



# మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# పని ప్రదేశంలో రక్షణ ప్రధానం




**-ఆరోగ్యం పరిరక్షణ పట్ల జాగత్తగా ఉండాలి**

**-మణుగూరు ఏరియా 17 లెవల్ త్రైపాక్షిక రక్షణ సమావేశంలో (డీఎంఎస్) ఉమేష్ ఎం సావర్కర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :**
పని ప్రదేశంలో రక్షణ ప్రధానమని, ఆరోగ్యం పరిరక్షణ పట్ల జాగ్రత్తగా ఉండాలని (డీఎంఎస్) ఉమేష్ ఎం సావర్కర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు నిర్వహించిన ఏరియా లెవల్ 17 వ త్రైపాక్షిక రక్షణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నిరంతరం కార్మికుల రక్షణ, ఆరోగ్యం పరిరక్షణ పట్ల సమీక్ష జరుపుకోవాలని అన్నారు. అనతంరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏరియాలో ప్రమాదాలను పూర్తిగా నివారించడం జరుగుతుందన్నారు. పని ప్రదేశాల్లో పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తొలుత ఏరియాలో తీసుకుంటున్న రక్షణ చర్యలపై ఏరియా షేఫ్టీ ఆఫీసర్ వెంకటరమణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఈ సమావేశంలో డీఎంఎస్(మెకానికల్) ఎస్‌జీ భాయిసరె, అధికారులు డాక్టర్ జార్జ్‌జాన్, గౌరవ్‌లడ్డా, పి. సనత్‌కుమార్, కమలేష కుమార్ వర్మ, కే. గురవయ్య, జే. కుమార స్వామి, యూనియన్ల నాయకులు వై. రాం గోపాల్, సీ. త్యాగరాజన్, ఏరియా అధికారులు నర్సీ రెడ్డి, డి. వెంకటేశ్వర్లు, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, వీరభద్రరావు, వెంకట్‌రావు, ఎస్. రమేష్, మేరికుమారి, మధన్‌నాయక్, రాంబాబు, వీరభద్రుడు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**-భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ హెచ్చరిక**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ హెచ్చరించారు. దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామ సమీపంలో ఉన్న ఇసుక ర్యాంపును ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌ను ఆదేశిస్తూ ఇసుక అక్రమ రవాణా చేయకుండా, ర్యాంపు వద్ద ట్రెంచ్‌ను ఏర్పాటు చేయాలని, అక్రమ ఇసుక రవాణాదారులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ పీ.చంద్రశేఖర్, భూగర్భ,గనుల శాఖ రాయల్టీ ఇన్స్‌పెక్టర్ జీ.నిరంజన్, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, సర్వేయర్ సున్నం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.